News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

CK NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :280 | ఖమ్మం | బుధవారం, నవంబర్ 11, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



వాయు కాలుష్యంలోనూ 'విశ్వగురువు' కావాలా?

- దిల్లీలో విషవాయువులతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు
- 59 కాలుష్య పర్యవేక్షణ కేంద్రాల్లో 36 చోట్ల పీఎం2.5 వివరాలు కనిపించడం లేదని ఖర్గే ఆరోపణ
- కాలుష్య నివారణ నిధుల వినియోగంపై ప్రశ్నలు
- 'హవా కా హిసాబ్' చెప్పాలని ప్రధానికి సవాల్

అన్ని అంశాల పరిశీలన తర్వాతే ముందడుగు



- కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులపై తొందరపాటు వద్దు..
- అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు!
- గత ప్రభుత్వ తప్పులు పునరావృతం కావొద్దు
- సుప్రీంకోర్టు కేసుల పురోగతి పరిశీలించాకే భూసేకరణ
- సీడబ్ల్యూసీ అనుమతులు, సమగ్ర డీపీఆర్ తప్పనిసరి
- డిండి, అచ్చంపేట పనులు వేగవంతం చేయాలని ఆదేశం

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు అదనపు టీఎంసీ పనుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఇప్పటికే రెండు టీఎంసీల నీటిని పూర్తిస్థాయిలో తరలించలేని పరిస్థితి ఉన్నప్పుడు అదనపు టీఎంసీ పనుల విషయంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించిన తర్వాతే భూసేకరణ చేపట్టాలని సూచించారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) అనుమతులు పొందడంతో పాటు సమగ్ర వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష

హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ఉన్న బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాగునీటి శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, సుప్రీంకోర్టు - మిగతా3లో

రుణాలపై మారటోరియం



కరువు మండలాల్లో రైతు రుణాల వసూళ్లపై ఏడాదిపాటు నిషేధం

ఎస్ఎల్‌బీసీ భేటీలో నిర్ణయం

తీవ్ర కరువు మండలాల్లో రుణాలు ఐదేళ్ల పాటు చెల్లించేలా వెసులుబాటు

ఓ మోస్తరు కరువు మండలాల్లో మూడేళ్లలో చెల్లించేందుకు చాన్స్

రుణ గ్రహీతలు ముందుకు రాకపోయినా సుమోటోగా చర్యలు

కొత్త రుణాలు కూడా మంజూరు చేయనున్న బ్యాంకులు



ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు

- మోదీ నాయకత్వంపై బీజేపీ వ్యాఖ్యలు
- మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ
- గత 12 ఏళ్లలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి
- విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్
- భారత్-ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై జెలెన్‌స్కీ-మోదీ చర్చ
- శాంతియుత పరిష్కారానికి సహకరిస్తామని మోదీ హామీ

ఏ హోదాలో ఉన్నా గతాన్ని మర్చిపోవద్దు



- నూతన డీఎస్పీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం!
- 112 మంది శిక్షణ పూర్తి చేసిన డీఎస్పీలతో సీఎం ముఖాముఖి
- అధికారుల నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయి
- బాధితుల సమస్యలను ఓపికగా వినాలి
- సైబర్ నేరాలు, డ్రగ్స్, ఆహార కల్తీపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్

ఏ హోదాలోకి వెళ్లినా మన గతాన్ని, వచ్చిన నేపథ్యాన్ని మర్చిపోవద్దని నూతన డీఎస్పీలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. మనం వచ్చిన పరిస్థితులను మరిచిపోతే చేపట్టిన హోదాకు న్యాయం చేయలేమని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లలో ఎలా తీర్చిదిద్దాలన్నది యువ అధికారుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అధికారులు తీసుకునే నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారుతాయని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది డీఎస్పీలతో నిర్వహించిన ముఖాముఖి - మిగతా3లో



త్వరలో ఇందిరమ్మ ఎంఐజీ టవర్స్!

ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలు రిజర్వ్


మరికొన్నింటిలో స్థలాల గుర్తింపు కోసం అన్వేషణ

ఎల్ఐజీ తొలివిడత ప్రక్రియ పూర్తికాగానే ఎంఐజీ నోటిఫికేషన్


హైదరాబాద్:

మహా హైదరాబాద్ పరిధిలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ టవర్స్ పేరుతో ఎల్ఐజీ గృహాల ప్రక్రియను శరవేగంగా కొలిక్కి తెచ్చిన హౌసింగ్ బోర్డు ఇప్పుడు మిడిల్ ఇన్ కమ్ గ్రూప్ (ఎంఐజీ) టవర్ల నిర్మాణంపై దృష్టి సారించింది. - మిగతా3లో

బ్రిటీష్ కాలం నాటి మానవ అవశేషాలను భారత్‌కు అప్పగించిన ఆక్స్‌ఫర్డ్ మ్యూజియం!



- బ్రిటిష్ కాలంలో ఆక్స్‌ఫర్డ్ మ్యూజియానికి చేరిన నాగాల మానవ అవశేషాలు
- తిరిగి అప్పగించేందుకు అంగీకరించిన మ్యూజియం
- 30 మంది నాగా ప్రతినిధులతో బ్రిటన్‌లో ఒప్పందం
- పుర్రెలతో కూడిన ఈ అవశేషాలు 1910--1940 మధ్య ఆక్స్‌ఫర్డ్‌కు చేరినట్లు అంచనా
- ఒకే స్మారక స్థలం వద్ద గౌరవప్రదంగా సమాధి చేయాలని గిరిజన నాయకుల నిర్ణయం



సముద్ర గర్భంలోకి భారత్ సాహసయాత్ర..

- సముద్రయాన్ ప్రాజెక్టులో భాగంగా 'మత్స్య-6000' జలాంతర్గామిని అభివృద్ధి చేస్తోన్న భారత్
- ముగ్గురు వ్యక్తులను 6 వేల మీటర్ల లోతుకు తీసుకెళ్లేలా దీని రూపకల్పన
- 600 బార్‌ల నీటి ఒత్తిడిని తట్టుకునేలా టైటానియంతో గోళాకార గది నిర్మాణం

మోదీతో పెద్దగా పరిచయం లేదు..

ఎదురుపడినా కళ్లలోకి చూడరు

- కొత్త పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో ప్రధాని మోదీపై వ్యాఖ్యలు
- రాజకీయ ప్రయాణాలు, దేశంపై దృక్పథాలు వేర్వేరని వెల్లడి
- రాజీవ్ గాంధీ హత్యకు సంబంధించిన విషాద జ్ఞాపకాలను పంచుకున్న కాంగ్రెస్ అగ్రనేత

ఏ హోదాలో ఉన్నా గతాన్ని మర్చిపోవద్దు..



-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, భద్రతా సలహాదారు శివధర్‌రెడ్డి, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పది మంది తప్పు చేసినా ప్రభుత్వానికే చెడ్డపేరు

పోలీసు అధికారుల ప్రవర్తన ప్రభుత్వ ప్రతిష్ఠపై నేరుగా ప్రభావం చూపుతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. పది మంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరించినా రాష్ట్రంలో సరైన పరిపాలన లేదనే విమర్శలు వస్తాయని పేర్కొన్నారు. శాంతిభద్రతలు క్షీణించాయని, అవినీతి పెరిగిందనే ఆరోపణలకూ అవకాశం ఉంటుందని తెలిపారు. “మీరు తీసుకునే నిర్ణయాలే ఈ ప్రభుత్వానికి గీటురాయిగా మారుతాయి. పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ మరింత పెరుగుతుంది” అని సీఎం పేర్కొన్నారు. పోలీసు శాఖను ప్రజల విశ్వాసం పొందిన విభాగంగా కొనసాగించాల్సిన బాధ్యత యువ అధికారులపై ఉందని సూచించారు.

బాధితులను కూర్చోబెట్టి సమస్యలు వినండి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను గౌరవంగా కూర్చోబెట్టి, ఓపికగా వారి సమస్యలు వినాలని సీఎం సూచించారు. బాధితులతో సానుకూలంగా మాట్లాడితే సగం సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఎన్నో అవాంతరాలు, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి ఉద్యోగాలు సాధించిన యువ అధికారులు తమ నేపథ్యాన్ని మరిచిపోకుండా ప్రజలకు సేవ చేయాలని దిశానిర్దేశం చేశారు. 112 మంది డీఎస్పీల నియామక ప్రక్రియను తమ ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టిందని తెలిపారు. నియామకాలపై కొందరు తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ, అభ్యర్థులకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు వరకు న్యాయపోరాటం చేశామని గుర్తుచేశారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి

ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు పోలీసులకు అతిపెద్ద సవాల్‌గా మారాయని సీఎం అన్నారు. సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ అక్రమ రవాణా, ఆహార కల్తీ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ నేరాలు, ఫోరెన్సిక్ విభాగాల్లో ఆసక్తి ఉన్న డీఎస్పీలను విదేశాలకు పంపించి ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని ప్రకటించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని నేరాల నియంత్రణలో ముందుండాలని సూచించారు.

ఫిట్‌నెస్‌పై రాజీ పడొద్దు

పోలీసు అధికారులు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని రేవంత్‌రెడ్డి సూచించారు. విధుల నిర్వహణలో ఫిట్‌నెస్ ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ సందర్భంగా సరదాగా స్పందిస్తూ.. “బెల్ట్ లూజ్ అయినా పర్వాలేదు.. కానీ టైట్ కాకూడదు” అని వ్యాఖ్యానించారు. యువ అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధుల్లో చురుగ్గా ఉండాలని సూచించారు.

పీఎస్సీ ప్రక్షాళనతో నియామకాల్లో మార్పులు

గతంలో గ్రూప్-1 నియామక ప్రక్రియ తీవ్ర జాప్యానికి గురైందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలు, నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది నిరుద్యోగులకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లినట్లు వివరించారు. గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని ఆరోపించారు. తగిన అవగాహన, అనుభవం లేని వ్యక్తులను బోర్డులో నియమించడం వల్ల నియామకాల ప్రక్రియలో సమస్యలు తలెత్తాయని విమర్శించారు. యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అనుభవం, చిత్తశుద్ధి ఉన్నవారిని నియమించినట్లు తెలిపారు.

563 గ్రూప్-1 పోస్టులకు 562 మంది ఎంపిక

563 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా, 562 మంది ఉద్యోగాల్లో చేరినట్లు సీఎం తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో గ్రూప్-1 పోస్టులను గతంలో ఎప్పుడూ భర్తీ చేయలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ పారదర్శక నిర్ణయాల వల్లే యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని చెప్పారు. 2011 నుంచి 2025 వరకు గ్రూప్-1 నియామకాల ప్రక్రియలో జాప్యం, నోటిఫికేషన్లు, ప్రవేశ పరీక్షల విషయంలో గందరగోళం నెలకొందని గుర్తుచేశారు. కొంతమంది నియామకాలపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయపోరాటం చేసిన తర్వాతే ఉద్యోగ నియామకాలు పూర్తయ్యాయని వివరించారు.

పోలీసుల గౌరవాన్ని కాపాడాలి

ప్రభుత్వం అధికారుల నుంచి కోట్ల రూపాయలు ఆశించడం లేదని, ఎన్నికల్లో రిగ్గింగ్ చేయాలని ఆదేశించడం లేదని సీఎం పేర్కొన్నారు. అధికారులు తమ బాధ్యతను గుర్తించి నిజాయితీగా విధులు నిర్వర్తించాలని మాత్రమే కోరుకుంటోందన్నారు. సీనియర్ పోలీసు అధికారులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి శాంతిభద్రతలను కాపాడుతూ పోలీసు శాఖ గౌరవాన్ని పెంచారని కొనియాడారు. అదే నిబద్ధతతో యువ డీఎస్పీలు పనిచేసి ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంచాలని సూచించారు.

రాబోయే 30 ఏళ్లు పోలీసులకు కీలకం: డీజీపీ

గత 30 ఏళ్లతో పోలిస్తే రాబోయే 30 ఏళ్లు పోలీసు శాఖకు ఎంతో కీలకమని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. సైబర్ మోసాలు, ఆహార కల్తీ వంటి కొత్త తరహా నేరాలు, సమస్యలను యువ అధికారులు సమర్థంగా ఎదుర్కోవాలని సూచించారు. నూతన డీఎస్పీలకు ప్రభుత్వం, పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తాయని భరోసా ఇచ్చారు.

త్వరలో ఇందిరమ్మ ఎంఐజీ టవర్స్!



-మొదటిపేజీ తరువాయి

మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేర్చేందుకు ఎంఐజీ గృహాలను నిర్మించి, సులభతర వాయిదాలలో అందజేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఇందిరమ్మ ఎంఐజీ టవర్ల నిర్మాణానికి కొన్ని ప్రాంతాల్లో అనువైన స్థలాలను ప్రాథమికంగా గుర్తించి రిజర్వ్ చేసింది. మరికొన్నింటి ప్రాంతాల్లో స్థలాలకోసం అన్వేషిస్తోంది. మొత్తంమీద రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండి, వివాద రహితంగా ఉన్న ప్రభుత్వ భూములకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే విద్యుత్ సరఫరా, తాగునీటి లైన్లు,డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసేలా ముందస్తు చర్యలు ఉపక్రమించాలని యోచిస్తోంది.

ఎల్ఐజీ ముగియగానే ఎంఐజీ..

క్యూర్ పరిధిలో మొదటి విడత ఎల్ఐజీ ఇళ్ల ప్రక్రియ పూర్తి కాగానే ప్రభుత్వం నుంచి ఎంఐజీ ఇళ్లకు గ్రీన్ సిగ్నల్ లభించనుంది. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి కాగా, మరో నాలుగు నియోజకవర్గాల్లో ప్రాథమికంగా ఇళ్ల కేటాయింపుపై క్షేత్ర స్థాయి పరిశీలన కొనసాగుతోంది. త్వరలో మిగిలిన ఉప్పల్, జూబ్లీహిల్స్,చార్?మనార్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో కూడా నోటీఫికేషన్ జారీ చేసేందుకు హౌసింగ్ బోర్డు సిద్ధమైంది. ఈ ప్రక్రియ పూర్తిగా కొలిక్కి రాగానే ఎంఐజీ తొలివిడత నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఎల్ఐజీ మాదిరిగానే లబి?ధదారుల ఎంపికలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకమైన ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే దరఖాస్తులను స్వీకరించనుంది. మధ్యతరగతి వర్గాల నిర్దిష్ట వార్షిక ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకుని అర్హులను ఎంపిక చేయనుంది. దరఖాస్తు రుసుము, కేటాయింపు విధానం, వాయిదాల చెల్లింపుల షెడ్యూల్‌ను నోటిఫికేషరీస్ లోనే స్పష్టంగా పొందుపరచనున్నారు.

30 వేల ఎంఐజీ ఇళ్లు

నగరానికి నాలుగు వైపులా నూతన ఎంఐజీ టవరర్లో సుమారు 30 వేల ఇళ్ల నిర్మాణాలకు ప్రణాళిక పొందించింది.ఒక్కో టవర్‌లో ఆధునిక హంగులతో ఫ్లాట్లను నిర్మించేలా డిజైన్ చేస్తోంది. మధ్యతరగతి కుటుంబాలపై ఒక్కసారిగా ఆర్థిక భారం పడకుండా సింగిల్ విండో విధానం ద్వారా లబ్ధిదారులకు సులభంగా రుణ వసతి కల్పించేందుకు వివిధ బ్యాంకులతో ప్రభుత్వం ముందస్తు చర్చలు జరుపుతోంది. తక్కువ వడ్డీ రేటుకే బ్యాంకుల నుంచి గృహ రుణాలు అందించేలా ఆర్థిక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. నిర్మాణం పురోగమించే కొద్దీ దశలవారీగా వాయిదాలలో సొమ్ము చెల్లించే వెసులుబాటును లబి?ధదారులకు కల్పించనుంది.

బడి పిల్లలు భద్రం!

వచ్చే విద్యా సంవత్సరం నుంచి సమగ్ర పాఠశాల భద్రతా విధానం

ప్రతి విద్యార్థికి అత్యున్నత రక్షణ కల్పనే ధ్యేయంగా సర్కారు అడుగులు

అన్ని బడుల్లో ఏకరీతి ప్రమాణాలతో స్కూల్ సురక్ష క్లబ్‌ల ఏర్పాటు

రంగంలోకి పోలీస్ శాఖ 'టీజీ ఎస్4సీ'ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్

పోక్సో, సైబర్, డ్రగ్స్, ట్రాఫిక్, విపత్తు సమస్యలపై ప్రత్యేక దృష్టి

పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నాలుగు అంచెల నివేదికల వ్యవస్థ



హైదరాబాద్: రాష్ట్రంలోని పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థికి అత్యున్నత రక్షణ కల్పించడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పోలీస్ శాఖ, విద్యాశాఖల ఉమ్మడి ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా అత్యంత పటిష్టమైన 'సమగ్ర పాఠశాల భద్రతా విధానం'త్వరలోనే అమల్లోకి రానుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల బడుల్లో ఈ నూతన ప్రణాళికను అమలు చేసేందుకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. పిల్లలకు ఎలాంటి భయం లేని, రక్షణతో కూడిన వాతావరణాన్ని కల్పించడమే ఈ నూతన విధానం ముఖ్య ఉద్దేశం.

సురక్ష క్లబ్‌ల ఏర్పాటు

ఇప్పటివరకు పాఠశాలల్లో వేర్వేరుగా, సమన్వయం లేకుండా సాగుతున్న విభిన్న క్లబ్‌లను (బాలికా శిశు సాధికారత, కౌమార భద్రతా క్లబ్‌లు) రద్దు చేసి, వాటన్నింటినీ ఏకీకృతం చేస్తారు. అన్ని బడుల్లో ఏకరీతి ప్రమాణాలతో స్కూల్ సురక్ష క్లబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ విధానాన్ని రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సాంకేతికంగా పర్యవేక్షించడానికి పోలీస్ శాఖ 'టీజీ ఎస్4సీ'ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్ రంగంలోకి దిగనుంది.

ఇందులో ప్రోగ్రామ్ మేనేజర్, చైల్డ్ సేఫ్టీ స్పెషలిస్ట్ వంటి 6 రకాల నిపుణుల పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. ఈ ప్రాజెక్టు సజావుగా సాగడానికి 2026--2027 ఆర్థిక సంవత్సరానికి గానూ పీఎంశ్రీ కార్యక్రమం నుంచి సుమారు రూ.2 కోట్ల నిధులను వెచి?చంచేందుకు ప్రతిపాదించారు.


జీరో డిలే ప్రొటోకాల్..

పిల్లలపై లైంగిక వేధింపులు, తీవ్రమైన భద్రతా లోపాలు లేదా మాదకద్రవ్యాల రవాణా వంటి అత్యవసర ఘటనలు చోటు చేసుకున్నప్పుడు సాధారణ నివేదికల కోసం ఆగకుండా... పోలీస్, సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ కమిటీలకు తక్షణమే సమాచారం అందించేలా జీరో డిలే ప్రొటోకాల్‌ను అమల్లోకి తెస్తున్నారు. భద్రతా మార్గదర్శకాలను పాటించడంలో విఫలమయ్యే యాజమాన్యాలు, అధికారులపై కఠినమైన శాఖాపరమైన చర్యలు ఉంటాయి. ఒకవేళ లోపాలు పునరావృతమైతే సదరు పాఠశాల గుర్తింపు, ఎన్‌ఓసీ అనుమతులను పూర్తిగా రద్దు చేస్తారు. విద్యార్థుల భద్రతను ప్రతి రోజూ పర్యవేక్షించడానికి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసేందుకు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నాలుగంచెల నివేదికల వ్యవస్థ ఉంటుంది.

భద్రత ఇలా..

1. బాలల రక్షణ: పోక్సో చట్టం, గుడ్ అండ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన, లింగ సమానత్వం, రుతుస్రావ పరిశుభ్రత, మానసిక ఆరోగ్య మద్దతుపై దృష్టి పెడతారు.
2. సైబర్ భద్రత: ఆన్‌లైన్ వేధింపులు, మోసాలు, డిజిటల్ ప్రైవసీ ఉల్లంఘనలు, సైబర్ వేధింపులు, బెదిరింపుల వంటి వాటికి అడ్డుకట్ట వేయడం, సోషల్ మీడియా నియంత్రణ ఉంటుంది.
3. మాదకద్రవ్యాల నివారణ: క్యాంపస్‌లలో డ్రగ్స్, పొగాకు రహిత వాతావరణాన్ని సృష్టించడం.
4. విపత్తుల నిర్వహణ: పాఠశాల భవనాల భద్రత, హాస్టల్ సేఫ్టీ, అగ్నిమాపక ఆడిట్ నిర్వహించడం.
5. రవాణా భద్రత: స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ పరిశీలనతో పాటు డ్రైవర్ల నేపథ్యం ఖచ్చితంగా తనిఖీ.
6. ప్రత్యేక పిల్లల రక్షణ: దివ్యాంగ పిల్లల కోసం సులభతర మౌలిక వసతుల కల్పన.

రుణాలపై మారటోరియం



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల్లో రైతుల రుణాలపై మారటోరియం అమలు కానుంది. కరువు పరిస్థితులను ఎదుర్కోవడంపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుకు అనుగుణంగా రాష్ట్రంలోని 365 మండలాల్లో రైతు రుణాల వసూళ్లపై తాత్కాలిక నిషేధానికి బ్యాంకర్లు సూత్రప్రాయంగా అంగీకరించారు. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. ప్రస్తుతమున్న రుణాలపై మారటోరియం అమలు చేయడంతో పాటు రానున్న రబీ సీజన్‌కు కొత్త రుణాలివ్వాలని ఈ సమావేశంలో ప్రభుత్వం పక్షాన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లను కోరారు. ఈ నేపథ్యంలో బ్యాంకర్ల సమావేశం పలు తీర్మానాలను ఆమోదించింది.

ఈ తీర్మానాల మేరకు ఓ మోస్తరు కరువు ప్రకటించిన 254 మండలాల్లో రైతు రుణాలపై 12 నెలల మారటోరియం అమలు కానుంది. ఈ రుణాల చెల్లింపునకు గాను 36 నెలల గడువు ఇవ్వనున్నారు. అదే విధంగా తీవ్ర స్థాయిలో కరువు ఉన్న 111 మండలాల్లో కూడా రుణాల వసూళ్లకు 12 నెలల మారటోరియం వర్తించనుంది. అయితే ఈ మండలాల్లో రుణాల చెల్లింపునకు 60 నెలల గడువు ఇవ్వనున్నారు.

వడ్డీ భారంపై కేంద్రానికి వినతి

రైతులు మారటోరియం కోసం ముందుకొచ్చినా, రాకపోయినా సుమోటోగా బ్యాంకులు ఉపశమన చర్యలు తీసుకోనున్నాయి. రుణాల మారటోరియంకు అర్హులైన రైతుల బ్యాంకు అకౌంట్లను గుర్తించి వారికి మారటోరియం అమలు చేయడంతో పాటు కొత్త రుణాలను కూడా మంజూరు చేయనున్నాయి. అయితే ఈ మారటోరియం కాలానికి గాను రైతు రుణాలకు అయ్యే వడ్డీని రాయితీ కింద సర్దుబాటు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని రాష్ట్ర ప్రభు త్వం నిర్ణయించింది. ఇందుకు గాను రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితిని 15 రోజుల్లోగా రిజర్వు బ్యాంకు (సీఐఎంఎస్) పోర్టల్‌లో రాష్ట్ర బ్యాంకర్లు అప్‌లోడ్ చేయాలని సమావేశంలో తీర్మానించారు.

ఎస్ఎల్‌బీసీ సమావేశం తీర్మానాలివే..

కరువు ప్రభావానికి గురయ్యే వర్గాలు బ్యాంకుల్లో తీసుకున్న రుణాల విషయంలో తగిన ఉపశమన చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం కోసం తీసుకున్న స్వల్ప కాలిక, టర్మ్ రుణాలు, అగ్రో ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం తీసుకున్న రుణాలు, ఇతర వ్యవసాయ అనుబంధ రుణాలను ఈ కేటగిరిలో చేర్చారు. ఆర్‌బీఐ నిబంధనలు, ఆయా బ్యాంకుల విధానాల మేరకు ఈ ఉపశమన చర్యలు అమలు చేయాలి.

కరువు ప్రభావానికి గురైన రుణ గ్రహీతలను గుర్తించి వారికి మారటోరియం వర్తింపజేయాలి. రుణ గ్రహీతతో సంబంధం లేకుండానే అర్హులైన వారి బ్యాంకు అకౌంట్లను గుర్తించి సుమోటో ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి.

కరువు ప్రభావానికి గురైన రుణ గ్రహీతలపై ఆర్థిక భారం తగ్గించడం కోసం అదనపు సాయం కూడా చేయాలి. ఉత్పత్తి సంబంధిత కార్యకలాపాల కొనసాగింపునకు అనుగుణంగా ఈ సాయం ఉండాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు అదనపు ఆర్థిక సాయం కోసం మంత్రివర్గ ఉప సంఘంతో చర్చించాలి.

రుణాల రీస్ట్రక్చర్ చేసిన బ్యాంకు అకౌంట్లకు కూడా రైతు లేదా పంట బీమాలను అమలు చేయాలి. ప్రభుత్వ నిబంధనల మేరకు సకాలంలో చెల్లించేవారికి ప్రోత్సాహకాలు, వడ్డీ రాయితీలను ఇవ్వాలి. వడ్డీ రాయితీ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలి. బ్యాంకర్లు మానవీయ, సహానుభూతి, వృత్తి పరమైన స్ఫూర్తితో చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ఉపశమన చర్యలను కొనసాగించాలి.

జిల్లాల లీడ్ బ్యాంక్ మేనేజర్లు వెంటనే జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఆ సమావేశాల మినిట్స్‌ను ఎస్ఎల్‌బీసీకి పంపాలి. ఉపశమన చర్యలపై ఎస్ఎల్‌బీసీతో పాటు బ్యాంకులు తగిన ప్రచారం కలి?పంచాలి. అన్ని ఉపశమన చర్యల అమలు, పురోగతిని సమయానుగుణంగా ఎస్ఎల్‌బీసీ పర్యవేక్షించాలి.

అన్ని అంశాల పరిశీలన తర్వాతే ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు అదనపు టీఎంసీ పనులు, న్యాయపరమైన అంశాలు, కేంద్ర అనుమతులు, భూసేకరణ తదితర అంశాలపై చర్చించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అనుమతులు, సాంకేతిక అంశాలను ముందుగానే పరిశీలించాలని సీఎం సూచించారు. న్యాయపరమైన చిక్కులు ఉన్నప్పుడు తొందరపడి పనులు చేపట్టడం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాలి

కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటాను సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో రాష్ట్రం తరఫున సమర్థంగా వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌తో జలవివాదాలకు సంబంధించిన అన్ని అంశాలపై అవసరమైన ఆధారాలు, పత్రాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 18 తర్వాత సుప్రీంకోర్టులో కేసు విచారణ నేపథ్యంలో న్యాయ నిపుణులతో సమగ్రంగా చర్చించాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలగకుండా న్యాయపరమైన అంశాలన్నింటినీ ముందుగానే సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు.

డిండి, అచ్చంపేట పనులు వేగవంతం చేయాలి

డిండి, అచ్చంపేట సాగునీటి పథకాల పనులను వేగవంతం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఏదుల రిజర్వాయర్ నుంచి ఈ రెండు పథకాలకు నీటిని అందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. దీనికి అనుగుణంగా అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలని తెలిపారు. నార్లాపూర్ నుంచి ఏదుల వరకు 0.6 టీఎంసీల నీటిని తరలించేలా సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్మాణం, నీటి తరలింపు సామర్థ్యం, అవసరమైన అనుమతులు, వ్యయ అంచనాలపై స్పష్టతతో నివేదిక రూపొందించాలని సూచించారు.

అన్ని అంశాల పరిశీలన తర్వాతే ముందడుగు

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు లోనుకాకుండా సాంకేతిక, న్యాయపరమైన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేసినట్లు సమావేశ వర్గాలు తెలిపాయి. రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను సాధించడంతో పాటు ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులను సమర్థంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

మావల మండల కేంద్రంలో ఘనంగా 'ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు -- అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్



సికె.న్యూస్. అదిలాబాద్:ఆదివారం మావల మండల కేంద్రంలో 'ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకల్లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కారం స్వప్న మరియు కలగట్టు మంజుల గృహాలలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు మాజీ ఎంపీ సోయం బాపురావు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ గార్లతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దీపాలు వెలిగించి, లబ్ధిదారులతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి స్వీట్లు తినిపించుకుని ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు , గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్ గారు, ఏఈ నశీర్ , మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి , మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ గారు, ఉప సర్పంచ్ స్వప్న అడెల్లు , దేరా కృష్ణారెడ్డి , లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సేవా రత్న అవార్డు అందుకున్న మాసం అనిల్ కుమార్‌కు ఘనంగా ఆత్మీయ సన్మానం



సికె.న్యూస్. బోథ్:బోథ్ మండల కేంద్రానికి చెందిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ చేస్తున్న సేవలను గుర్తించి, అశోక్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రతిష్ఠాత్మకమైన సేవా రత్న అవార్డును అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా ఆయనకు ఆత్మీయ సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, సమాజ సేవలో అనిల్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, మరెన్నో అవార్డులు అందుకుంటూ బోథ్ ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోథ్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ బోథ్ మండల అధ్యక్షులు మేరుగు భోజన్న, కట్కూరి గంగాధర్, కోల శ్రీకాంత్, ఆడెపు కిరణ్, సిరిపురం రాజశేఖర్, బిల్లింగ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా సంగం శివకుమార్ నియామకం

- శివకుమార్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- శివకుమార్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన కొత్తూరు మండల్ బిజెపి అధ్యక్షుడు అత్తాపూర్ మహేందర్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలము పింజర్ల గ్రామానికి చెందిన సంగం శివకుమార్ కొత్తూరు మండల బీజేపీ ఎస్సీ మోర్చా నూతన అధ్యక్షుడిగా సంగం శివకుమార్ నియమితులైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎస్సీ మోర్చా బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో సంగం శివకుమార్ విజయవంతంగా ముందుకు సాగాలని విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. కొత్తూరు మండల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు అత్తాపూర్ మహేంద్ర రెడ్డి శివకుమార్ కి అభినందనలు తెలిపారు నూతన బాధ్యతలు చేపట్టిన శివకుమార్ పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని బిజెపి కార్యకర్తలను అన్నివేళలా అందుబాటులో ఉండాలని పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి కొన్ని యాడారు నమ్మిన పార్టీ నాయకులకు,బిజెపి,కార్యకర్తలకు అన్ని వేల అందుబాటులో ఉంటారని,తెలియజేశారు,ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు శ్యాంసుందర్ గంగాధర్ సుధాకర్ అప్ప ప్రశాంత్ గౌడ్ షాద్ నగర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

నూతనంగా ఏర్పర్చిన మార్కెట్ సంత ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించాలని గ్రామ ప్రజల ఆవేదన



సీకే న్యూస్ నవంబర్ 10 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలీయాను కలవడం జరిగింది. ఎందుకనగా మార్కెట్ (సంత) ప్రతి మంగవారం నిర్వహించే ఈ సంతను ఎస్సీ కమునిటిహాల్ లేదా చర్చు గ్రౌండ్ లో నిర్వహించాలని కోరడం జరిగింది. అదే విధంగా సోమదేవర పల్లి, దేవునూరు ఉనికిచెర్ల, రాపకపల్లె ధర్మసాగర్ గ్రామ ప్రజలకు సరుకులు అమ్ముకోవడానికి కొనడానికి అనువుగా ఉంటుందని తెలుగు బ్యాప్తిష్ చర్చ్ నుండి అంతోని చర్చ్ కాలని , స్నేహా కాలనీ వరకు ఆడబిడ్డలకు యువత కు ఇతరులకు పనిని కల్పించి నట్లవుతుందని కోరడం జరుగు తుంది ఈ కార్య క్రమానికి టీ పి ఆర్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే పుష్పరాజ్, మాతంగి శ్రీను ధర్మసాగర్ మండల అధ్యక్షులు , ఇతర సంగస్తులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు.
బీసీ , కాలనీలోని బస్టాండ్, బెకరిల్ ,హోటల్, టీ షాపుల్, బట్టల దుకాణాలు ఇతర షాపులు గలవు అభివృద్ధి పరంగా బాగానే ఉంది. కాని బ్యాప్తీసు చర్చ్ (వేప చెట్టు)అక్కడి నుండి ఆర్ సి ఎం చర్చ్ ఏరియా స్నేహ కాలనీ వరకు ఎలాంటి అభివృద్ధి లేదు. ఎలాంటి గుర్తింపు కూడా లేదు.కావున ఈ మార్కెట్ (సంత) మా ఎస్సీ కమ్యూనిటీ హాల్ సైడ్ నిర్వహించగలరని తెలియపరిచినారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి



- ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించాలి
- ఫిర్యాదు వచ్చిన వెంటనే దర్యాప్తు అధికారులను నియమించి విచారణ ప్రారంభించాలి
- రిసెప్షనిస్ట్ అధికారులతో నేరుగా, స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వీసీ ద్వారా సమావేశం
- సిబ్బందికి రిసెప్షన్ వర్టికల్ పై సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

సికె.న్యూస్.ఆదిలాబాద్ :పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో పోలీసులు బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో పోలీస్ స్టేషన్లలో రిసెప్షనిస్ట్ విధులు నిర్వహించే సిబ్బందిచే నేరుగా మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సర్కిల్ అధికారులు, డీఎస్పీలతో వీసీ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడుతూ వారి సమస్యలను ఓపికగా వినాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వెంటనే సంబంధిత దర్యాప్తు అధికారులను నియమించి విచారణ ప్రారంభించాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి నిర్దిష్ట సమయంలో విచారణ పూర్తి చేసి సరైన నివేదిక అందించాలని సూచించారు. పలు ఫిర్యాదుల విషయంలో ఎస్ఐ స్థాయి అధికారులు నేరుగా దర్యాప్తులో పాల్గొని విచారణ కొనసాగించాలని, బాధితులకు పోలీసులపై నమ్మకం కలిగించే విధంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించినప్పుడే పోలీస్ శాఖ గౌరవం, కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో రిసెప్షన్ వర్టికల్‌పై సమీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా మరింత మెరుగైన పనితీరును కనబరచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని తెలిపారు. దర్యాప్తు అనంతరం ప్రజలు అందించే అభిప్రాయాలు పోలీసుల పనితీరుకు అనుగుణంగా ఉండేలా న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారణ జరపాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును క్రమబద్ధీకరిస్తూ, సంఘటన స్థలంలో అవసరమైన విచారణ చేపట్టి, బాధితులకు సరైన న్యాయం జరిగేలా పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీఆర్బీ ఎస్ఐ ప్రవీణ్, రిసెప్షనిస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ లో నూతనంగా ఏర్పర్చిన మార్కెట్ సంత ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించాలని గ్రామ ప్రజల ఆవేదన



సీకే న్యూస్ నవంబర్ 10 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ మండల ఎంపీడీవో అనిల్ కుమార్ ను కలసి మెమోరాండం సమర్పించడ మైనది. మార్కెట్ (సంత) ప్రతి మంగవారం నిర్వహించే ఈ సంతను ఎస్సీ కమునిటిహాల్ చర్చు గ్రౌండ్ లో నిర్వహించాలని కోరడం జరిగింది. అదే విధంగా సోమదేవర పల్లి, దేవునూరు ఉనికిచెర్ల, రాపకపల్లె ధర్మసాగర్ గ్రామ ప్రజలకు సరుకులు అమ్ముకోవడానికి కొనడానికి అనువుగా ఉంటుందని తెలుగు బ్యాప్తిష్ చర్చ్ నుండి అంతోని చర్చ్ కాలని , స్నేహా కాలనీ వరకు ఆడబిడ్డలకు యువత కు ఇతరులకు పనిని కల్పించి నట్లవుతుందని కోరడం జరుగు తుంది ఈ కార్య క్రమానికి టీ పి ఆర్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే పుష్పరాజ్, మాతంగి శ్రీను ధర్మసాగర్ మండల అధ్యక్షులు , ఇతర సంగస్తులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు.
బీసీ , కాలనీలోని బస్టాండ్, బెకరిల్ ,హోటల్, టీ షాపుల్, బట్టల దుకాణాలు ఇతర షాపులు గలవు అభివృద్ధి పరంగా బాగానే ఉంది. కాని బ్యాప్తీసు చర్చ్ (వేప చెట్టు)అక్కడి నుండి ఆర్ సి ఎం చర్చ్ ఏరియా స్నేహ కాలనీ వరకు ఎలాంటి అభివృద్ధి లేదు. ఎలాంటి గుర్తింపు కూడా లేదు.కావున ఈ మార్కెట్ (సంత) మా ఎస్సీ కమ్యూనిటీ హాల్ సైడ్ నిర్వహించగలరని తెలియపరిచినాము

నిబంధనలకు విరుద్ధంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను రద్దు చేయాలి

అర్హులైన నిరుపేదలకే ఇళ్లు కేటాయించాలి -- మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్

వలిగొండ, నవంబర్ 9 (సి.కె. న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారుల జాబితాలో అక్రమాలు జరిగాయని గ్రామ మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ప్రభుత్వం నిరుపేదలకు అందించాల్సిన ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో నిబంధనలు పాటించలేదని విమర్శించారు. పట్టణ ప్రాంతాల్లో బహుళ అంతస్తుల భవనాలు కలిగి, ఆర్థికంగా స్థితిమంతులుగా ఉన్నవారికి ఇళ్లు కేటాయించగా, నిజమైన నిరుపేదలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేయడం సరికాదన్నారు. గ్రామసభ నిర్వహించి ప్రజల సమక్షంలో అర్హులను ఎంపిక చేయకుండా జాబితా ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రకటించిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు గ్రామంలో సమగ్ర విచారణ చేపట్టి, ప్రతి దరఖాస్తుదారుడి అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి, అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.



గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి



నవంబర్ (10) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.జీవో నెంబర్ 51ను సవరించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలిగ్రామపంచాయతీల్లో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచాలని ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (ఖజజ) జిల్లా నాయకులు చిరంజీవి డిమాండ్ చేశారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26,000 చెల్లించాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.
కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తున్న జీవో నెంబర్ 51ను వెంటనే సవరించాలని, ప్రతి నెల సబ్బులు, సర్ఫ్, కొబ్బరి నూనె, బెల్లం తదితర నిత్యావసర మరియు కాస్మోటిక్ వస్తువులను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు.అలాగే గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.ఏళ్ల తరబడి గ్రామాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం మరియు ప్రజా సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.
గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఖజజ జిల్లా నాయకులు చిరంజీవి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సోహెల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ఆదేశాలు పాటించని అధికారులు,

- ఎందుకు నిర్లక్ష్యం,చూసి చూడనట్టు,
- మూత లేని మ్యాన్ హోల్, రోడ్డుపై మురుగు నీరు - ప్రజలకు ఇబ్బందుల ప్రమాదం పొంచి ఉంది,



సీ కే న్యూస్ చేగుంట: చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద దౌల్తాబాద్ వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన మూత లేకుండా తెరిచి ఉన్న మ్యాన్ హోల్, చుట్టూ పిచ్చి మొక్కలు, రోడ్డుపై నిలిచిన మురుగు నీరు, గుంతలతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే, అధికారులకు సూచించారు అయినా అంటి ముట్టనట్టు ఉంటున్న అధికారులు ఎందుకు నిర్లక్ష్యం లోపం ఎక్కడ ప్రజల ప్రాణాల కంటే విలువ ఏమిటి,తెరిచి ఉన్న మ్యాన్ హోల్ లో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చిన్నారులు, వృద్ధులు నడవడానికి భయపడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నిలిచిన మురుగు నీటితో దుర్వాసన, దోమల బెడద పెరిగిందని తెలిపారు.ట్రాఫిక్ కోన్, బారికేడ్ పెట్టినా సమస్యకు పరిష్కారం లేదని, అధికారులు వెంటనే స్పందించి మ్యాన్ హోల్ కు మూత వేసి, రోడ్డు మరమ్మతు చేసి, డ్రైనేజీ సమస్య పరిష్కరించి, పరిసరాలు శుభ్రం చేయాలని రేణుక ఎల్లమ్మ ఆలయానికి వస్తున భక్తుల, డిమాండ్ చేస్తున్నారు.

అడుగడుగునా గుంతలు.. ప్రాణాలతో చెలగాటమా?



- మధిర-కల్లూరు వెళ్ళే రహదారిపై మృత్యుపాశాలుగా మారిన గుంతలు!
- ప్రమాదాలు జరుగుతున్నా అధికారులకు కనిపించని దుస్థితి!

మధిర నవంబర్ 10 (సికె న్యూస్)మధిర నుండి కల్లూరు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారి వాహనదారులకు ప్రాణసంకటంగాపరిణమించింది. అడుగడుగునా ఏర్పడిన భారీ గుంతలతో ఈ రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రహదారిపై ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ ప్రమాదం పొంచి ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ రహదారిపై ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకుని వాహనదారులు తీవ్రంగా గాయపడిన సంఘటనలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదని స్థానికులు మండి పడుతున్నారు. కొందరు కాళ్లు, చేతులు విరిగి ఆసుపత్రుల పాలవుతున్నా అధికారులకు కనీసం కనికరం కలగడం లేదా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రజల ప్రాణాలు పోయాకే స్పందిస్తారా?

వందల సంఖ్యలో గుంతలు ఏర్పడి రహదారి పూర్తిగా అధ్వానంగా మారినా కనీస మరమ్మతులు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. రాత్రివేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారుల పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. చిన్నపాటి ఏమరుపాటు జరిగినా ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా రహదారులను నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై లేదా? ప్రమాదాలు జరిగినప్పుడు పరామర్శలు, హామీలకే పరిమితమవుతారా? రహదారి మరమ్మతులు చేపట్టేందుకు మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తారా? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా కళ్లు తెరవండి అధికారులారా!

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్లూరు-- మధిర వెళ్లే రహదారి దుస్థితిపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. తాత్కాలిక గుంతల పూడ్చివేతతో సరిపెట్టకుండా నాణ్యతా ప్రమాణాలతో శాశ్వత మరమ్మతులు చేపట్టాలి. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనదారులకు భద్రత కల్పించాలి.

ప్రజలకు కావాల్సింది హామీలు కాదు.. ప్రయాణానికి భరోసా! ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి రహదారి మరమ్మతులు చేపట్టకపోతే ప్రజల ఆగ్రహానికి సమాధానం చెప్పాల్సి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

విదేశీ పత్తి దిగుమతిని నిలిపివేయాలి

- దేశీయ పత్తి రైతులని ఆదుకోవాలి
- పత్తి రైతులను ఆదుకోవాలి లేకుంటే బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



సికె.న్యూస్.బోథ్:దేశవ్యాప్తంగా ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో పంట పెట్టుబడులు పెరిగి దిగుబడులు తగిన సందర్భంలో భారతదేశ విపనిలోకి విదేశీ పత్తి దిగుమతులను ఆహ్వానించడం మూలిగే నక్క పై తాటిపండు పడ్డ చందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి విమర్శించారుబోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విదేశీ కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకొని భారతదేశంలోకి విదేశీ పత్తి దిగుమతిని ఆహ్వానించడం, దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం వల్ల దేశీయ మార్కెట్లలో పత్తి ధర దాదాపు క్వింటాలకు 1000 రూపాయల తగ్గిందని, పత్తి రైతులు ఆదాయాన్ని కోల్పోతున్నారని తెలిపారు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న పత్తి రైతులను ఆదుకోవడానికి, ఆదిలాబాద్ జిల్లాలో కరువు మండలాలకు కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకురావడంలోబిజెపి ఎంపీ ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు

ఇప్పటికైనా పత్తి రైతులను కాపాడుకోవడానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాణిజ్య కొనుగోలు చేపట్టాలని, విదేశీ పత్తి దిగుమతిని ఆపకుంటే బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగారెడ్డి, కుచులాపూర్ గ్రామ సర్పంచ్ మైలి నారాయణ, ఉప సర్పంచ్, ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు సుద్దుల అరుణ్ రెడ్డి, రైతు నాయకుడు గడ్డల నారాయణ, ఉమేష్, దేవిదాస్, అనిల్, సాయి, సీనియర్ నాయకులు మహమ్మద్, మైనార్టీ మండల ప్రెసిడెంట్ అలిమోద్దిన్ తదితరులు పాల్గొన్నారు

రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్

డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు నుసన్మానించిన ,,గురుప్రసాద్



మధిర నవంబర్ 10(సికె న్యూస్)నూతనంగా జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మరియు నూతన కార్యవర్గాన్ని ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు మరియు గురుఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ రెడ్ క్రాస్ సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు, ఈసందర్భంగా,, గురుప్రసాద్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, మరియు సమాజంలో జరుగుతున్న అసమానతలు తొలగించేందుకు సంస్థ కృషి చేయాలని,, ముఖ్యం గా యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు నుండి వారిని కాపాడాలని కోరారు, దానికి తాము మద్దతు తెలియజేసి సహకరిస్తామని తెలిపారు, అనంతరం రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,, ప్రకృతి వైపరీత్యాలు మరియు పేద విద్యార్థుల చదువు,, వైద్య శిబిరాలు ఏర్పాటు ద్వారా సమాజానికి ఈ సంస్థ కృషి చేస్తుందని చెప్పారు, ఈ సన్మాన కార్యక్రమం లో రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి కస్తాల సత్యనారాయణ మరియు సంస్థ సభ్యులతో పాటు ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మడుపల్లి బాబు, జవహర్,రవి, టీపిటియు జిల్లా అధ్యక్షుడు పుట్టా శ్రీనివాస్,మాజీ సర్పంచ్ శివాజీ, కారుమంచి దయాకర్,గడల రామారావు, గొల్లమందల నర్సయ్య, నాయుడు,దారెల్లి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశా సమస్యల పరిష్కారం కోరుతూ మధిర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సమ్మె నోటీస్



- ఆశాలకు ఫిక్స్డ్ వేతం 26000 వేలు అమలు చేయాలి..
- సిఐటియు రాష్ట్ర నాయకులు శీలం నరసింహారావు
- పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలి...
- మద్దాల ప్రభాకరరావు సీఐటీయూ జిల్లా నాయకులు

మధిర నవంబర్ 10(సికె న్యూస్)ఆశా వర్కర్లకు 26 వేల రూపాయలు పిక్సుడు వేతనం నిర్ణయించాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలి ఇతర సమస్యలు పరిష్కరించాలని లేనియెడల 2026 డిసెంబర్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆశాలందరూ నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని జేఏసీ తరపున తెలియజేస్తూ ఈరోజుసిఐటియు కార్మిక సంఘం ఆశ వర్కర్స్ తో కలిసి మధిర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు నాయకులుశీలంనరసింహారావు,జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావుమాట్లాడుతూ

రాష్ట్రంలో ఆశా వర్కర్లు 28 వేల మంది ఉన్నారు వారు 20 సంవత్సరాల నుంచిచాలీసాలని వేతనాలతో పనిచేస్తున్నారు. వీరంతా బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన మహిళలు వీరు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు నిత్యం వైద్య సేవలందించుటలో కీలక పాత్ర పోషిస్తున్నారాన్నరు.దీంతోపాటు గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో డెలివరీ అయ్యేవిధంగా చూస్తూ తల్లి బిడ్డ ప్రాణాలను కాపాడటంలో వీరి పాత్ర చాలా గొప్పదాని మరియు సీజనల్ వ్యాధులు అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులను అరికడుతూ కరోనా మామ్మారి నీ కట్టడి చేయటంలో ఆశాలు కీలక పాత్ర పోషించారు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశాలను గ్లోబల్ లీడర్స్ అని ప్రకటించింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సబ్ సెంటర్ డ్యూటీలు ఏఎంసి పిఎంసి టార్గెట్స్ ఎన్సీడీ ఆన్లైన్ సర్వే తెమడ డబ్బాలు మోయటం ఎగ్జామ్ డ్యూటీలు డ్రైడే డ్రైడే లెప్రసీ పల్స్ పోలియో తదితర అనేక పనులు ఉదయం నుండి రాత్రి వరకు వెట్టిచాకిరి చేస్తు పని భారం పెరిగి వచ్చే పారితోషకాలు సరిపోక ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఆశాలు సమస్యల పరిష్కారం కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా అక్టోబర్ 9న హైదరాబాద్ కోటి కమిషనర్ ఆఫీస్ ముందు జరిగిన ధర్నా సందర్భంగా గత ప్రభుత్వం ఆనాటి ఉన్నతాధికారులు నాయకులతో చర్చలు జరిపారు ఆశల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ తో కూడిన కమిటీని వేస్తామని ఈ కమిటీ ఆశల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశాలకు వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీని ఇచ్చారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆశాలు చేస్తున్న పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని మేముఅధికారంలోకి వస్తే ఆశాలు అడుగుతున్న డిమాండ్స్ అన్నింటినీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఆశాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రములో ఆశాలు అనేక పోరాటలు చేశారు ఇప్పటికైనా ఆశాలు చేస్తున్న పనులను గుర్తించి వారికి తగిన వేతనంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ లీడర్స్ కొప్పుల సృజన, నంద్రు సుధారాణి, రజిని, పుల్లమ్మ గరికపాటి ఏసుమని పెరుగు ఉషారాణిఎంమరియమ్మ,ధనలక్ష్మి కళ్యాణి,గుజ్జు సునీత, దివ్య,కుమారి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో చింతకాని ఎంఈఓకు అరుదైన గౌరవం..!

- వేదికపై సలాది రామారావుకు ఘన సన్మానం....!
- విద్యారంగంలో సేవలకు సముచిత గుర్తింపుమండలానికి గర్వకారణంగా నిలిచిన సత్కారం....!



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో సమగ్ర శిక్షా ఖమ్మం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆల్ రౌండ్ స్కూల్స్ అచీవ్‌మెంట్ కార్యక్రమంలో చింతకాని మండల విద్యాశాఖాధికారి సలాది రామారావుకు ఘన సన్మానం లభించింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి వాసంతి చేతుల మీదుగా ఆయన శాలువాతో సత్కరించబడి జ్ఞాపికను అందుకున్నారు. విద్యారంగంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల విద్యా ప్రగతి ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలులో అందిస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవం కల్పించారు. జిల్లా స్థాయి వేదికపై చింతకాని మండల ఎంఈఓకు లభించిన ఈ గుర్తింపు మండల విద్యాశాఖకు ప్రత్యేక గౌరవంగా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు సమష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి వాసంతి చేతుల మీదుగా సన్మానం అందుకోవడంపై పలువురు అభినందనలు తెలిపారు.....

స్టేషన్ రోడ్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ.



మధిర నవంబర్ 10(సికె న్యూస్)

మధిర రోడ్డుపై వృథాగా పారుతున్న నీరు.అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికుల విజ్ఞప్తి మధిర పట్టణంలోని స్టేషన్ రోడ్డులో మాల్ సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు రోడ్డుపై వృథాగా పారిపోతున్నది. ప్రజలకు తాగునీరు అందించాల్సిన పైప్‌లైన్ నుంచి నీరు రోడ్డుపైకి చేరుతుండటంతో నీటి వృథాపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పైప్‌లైన్ లీకేజీని అరికట్టి, రోడ్డుపై నీరు వృథాగా పారకుండా చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మధిరకు ORR అవసరమా..?

పేదలకు ఇళ్లు ఇవ్వకుండా అభివృద్ధి పేరుతో హడావుడి ఎందుకు?

- "అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
- డిప్యూటీ సీఎం పేరును చిన్నగా.. సీఎం పేరును పెద్దగా రాసుకోవడం దేనికి సంకేతం..? : మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు





మధిర నవంబర్ 10(సికె న్యూస్)ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రాజకీయాలకు తావులేకుండా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు డిమాండ్ చేశారు. ఈరోజుమధిరలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్ష ఇళ్లు నిర్మించామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, మధిర నియోజకవర్గంలో నిజమైన నిరుపేదలకు ఇళ్లు అందుతున్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన పేదలనుపక్కనపెడుతున్నారంటూ ఆరోపించారు. ఇళ్లు లేక గుడిసెల్లో జీవిస్తున్న నిరుపేద కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో సంక్షేమ పథకాలకు రాజకీయ రంగు లేదుగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు వంటి పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేశామని పేర్కొన్నారు. ఏ పార్టీకి చెందిన వారనే దానితో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేశామని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో లాటరీ విధానం ద్వారా పారదర్శకత పాటించామని తెలిపారు.

డిప్యూటీ సీఎం నియోజకవర్గంలోనే పేదలకు ఇళ్ల కొరతా...? డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలు, ఒంటరి మహిళలు ఇంకా ఉన్నారని, వారికి ఇళ్లు మంజూరు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రనియోజకవర్గాలనే తేడా లేకుండా ప్రతి నియోజకవర్గంలోని పేదలకు సంక్షేమ పథకాలు అందాలని హితవు పలికారు. డిప్యూటీ సీఎం పేరును చిన్నగా, సీఎం పేరును పెద్దగా రాసుకోవడం కంటే నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమంపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు.

ా==తో వ్యాపారుల ఉపాధికి నష్టం కలగదా ..?

మధిరకు ఔటర్ రింగ్ రోడ్డు (ా==) అవసరం ఏమిటని కమల్ రాజు ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో స్థానిక వ్యాపారుల ఉపాధికి నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. మధిర పట్టణ అవసరాలు, వ్యాపారుల ప్రయోజనాలు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఇలాంటి ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మడుపల్లి, మధిర మున్సిపాలిటీ, దెందుకూరు, మాడూరు, సైదెల్లిపురం, జానకిగూడెం, వంగవీడు తదితర ప్రాంతాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులకు ఇళ్లు అందించామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం మూడేళ్లుగా ఇళ్ల మంజూరుపై హామీలు ఇస్తూ, ఎంపికలో పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని ఆరోపించారు.మధిర నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలందరి జాబితాను సిద్ధం చేసి, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబాలకు ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీసీసీబీ చింతకాని బ్రాంచ్ ద్వారా ఎలక్ట్రిక్ స్కూటర్ మంజూరు

అతి తక్కువ వడ్డీ రేటుతో వాహన రుణాలు -- బ్రాంచ్ మేనేజర్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని: జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, ఖమ్మం పరిధిలోని చింతకాని బ్రాంచ్ ద్వారా అమలు చేస్తున్న వాహన రుణ పథకం కింద సీతంపేట గ్రామానికి చెందిన కొమ్ము గోపయ్య కి టీవీఎస్ కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మంజూరు చేయడం జరిగినది.

ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సీహెచ్. రీటా గారు మాట్లాడుతూ, బ్యాంకు ద్వారా ఖాతాదారులకు అతి తక్కువ వడ్డీ రేటుతో వాహన రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఇంధన ధరలు, పర్యావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.

బ్యాంకు అందిస్తున్న వాహన రుణ పథకాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన పత్రాలతో చింతకాని బ్రాంచ్‌ను సంప్రదించి రుణ సదుపాయాన్ని పొందాలని సూచించారు.

ప్రజలకు ఆర్థిక సేవలు అందించడంతో పాటు, వారి అవసరాలకు అనుగుణంగా రుణ సదుపాయాలు కల్పించడమే బ్యాంకు ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. .ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సీహెచ్. రీటా, అసిస్టెంట్ మేనేజర్ వంకాయలపాటి దీపిక, బిజినెస్ ఎగ్జిక్యూటివ్ జె. నాగార్జున మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్న శివునూర్ గ్రామ పరిధిలో కర్నాల్ పల్లి, గౌడన్నల ఈత కల్లు విక్రయినా,

- ఎల్లమ్మ ఆలయం చిన్న శివ నూర్ రెవెన్యూ పరిధి..
- గౌడ్ అన్నల ఈతవనం పంచాయితీ,





సీ కే న్యూస్ – చేగుంట :రెండు గ్రామాల గౌడ అన్నల ఈతవనం పంచాయతీ చేగుంట మండలంలోని చిన్న శివనుర్, కర్నాల్ పల్లి గ్రామాల గౌడ కులస్తులు పంచాయతీ కర్నాల్ పల్లి ఎల్లమ్మ దేవాలయం లో చిన్నచిన్నూరు గ్రామ గౌడ కులస్తులు ఆలయ అర్చకులుగా, వాహనాలకు పూజలు, ఇతర దుకాణాల వద్ద గౌడ కులస్తులు మంగళవారం వ్యాపారాలు చేశారు. కర్నాల్ పల్లి ఎల్లమ్మ దేవాలయం చిన్న శివునూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉండడం విశేషం, ఇది ఇలా ఉంటే ఆనాడు పెద్దమనుషుల సమక్షంలో ఎవరు పరిధిలో ఎవరు వ్యాపారాలు చేసుకోవాలని సదుద్దేశంతో ఎల్లమ్మ టెంపుల్ పరిధిని కర్నాల్ పల్లి గౌడ కులస్తులకు, ఆ పరిధి దాటి రావద్దని చిన్న శివనూర్ గౌడ కులస్తుల పెద్దల సమక్షంలో ఒప్పందం నిర్ణయించారు. ఇది ఇలా ఉంటే కర్నాల్ పల్లి, గౌడ కులస్తులు చిన్న శివనూర్ పరిధి దాటి ఈతకల్లును విక్రయిస్తున్నారు. తమ గ్రామ పరిధిలో విక్రయిస్తూనే, తమకు కళ్ళు మామ్ల లేకుండా చేయాలని చూస్తున్నారు.ఇలా పలుమార్లు కర్నూల్ పల్లి గౌడ కులస్తులను ఎన్ని సార్లు మందలించిన వారు వినక పోవడంతో ఎంతగానో ఓపికతో ఉన్న వారిలో మార్పు రాలేదు, ఇది చూసి ఆగ్రహానికి గురైన చిన్న శివనూర్ గౌడ కులస్తులు ఇదంతా మా రెవెన్యూ పరిధి, మీకు ఇవ్వాల్సింది ఏం లేదంటూ సోమవారం ఆలయం వద్ద పంచాయతీ పెట్టుకుని ఆలయ అర్చకులుగా, వాహనాల పూజలు, కొబ్బరికాయల వ్యాపారం, కల్లు కొట్టు, అన్ని వారే ఈ కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూల్ పల్లి గౌడ కులస్తులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఎంత సంపాదించుకున్న వీరికి పేరాశ పోవడం లేదని, పెద్ద మనుషులు ఇచ్చినటువంటి గౌరవం మర్యాదలను కాపాడుకోలేకపోతున్నారని వీరిపై తీవ్రంగా పడుతున్నారు, ఇక మా పరిధిలో ఉన్న దేవాలయ కార్యక్రమాన్ని అన్ని మేమే నిర్వహించుకుంటామని కర్నాల్ పల్లి గ్రామ గౌడ కులస్తులను చిన్న శివనూర్ గ్రామస్తులు తెలిపారు,

కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- బాసు హనుమంతు నాయుడు
- మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్
- పట్టణ కౌన్సిలర్లు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట కాలనీలో కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి,ఆయనను పరామర్శించి,ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.....వీరి వెంట,కోటేష్,కౌన్సిలర్లు జగదీష్, గువ్వల గోపాల్,సంటెన్న,మోహన్ యాదవ్, నరసింహులు,లక్ష్మీకాంత్ రెడ్డి,చిత్తరి కిరణ్, కమ్మరి రాము,శ్రీరాములు,రాము, మహేష్,కృష్ణ,మహేందర్,నరేష్ మరియు నాయకులు తదితరులు ఉన్నారు....

వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల కేటిదొడ్డి: మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కులదైవమైన వెంకన్నకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నారు. ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి.

రైతుల భూములు తీసుకొని నీళ్లు పరిశ్రమలకు మళ్లిస్తే ఊరుకునేది లేదు!

- ఎకరాకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి..
- ప్రతి ఎకరాకు సాగునీటి హామీని లిఖితపూర్వకంగా ప్రకటించాలి
- లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణ గ్రామసభ
- బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



షాద్నగర్ నియోజకవర్గం చౌదర్ గూడా సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం చౌదర్ గూడా మండలం,పరిధిలోని,లక్ష్మీదేవిపల్లి,ప్రాజెక్టు,భూసేకరణ,విషయంలో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల భూములు సేకరించి ప్రాజెక్టు నిర్మించిన తర్వాత ఆ నీటిని పరిశ్రమలకు, డేటా సెంటర్లకు మళ్లించి వ్యవసాయానికి అన్యాయం చేస్తే ఎలా అని ప్రశ్నించారు. రైతుల భూములకు ఎకరాకు రూ.40 లక్షలు సరిపోవని, ఎకరాకు రూ.కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూసేకరణ గ్రామసభలో రైతుల పక్షాన ఆయన పలు కీలక అంశాలను లేవనెత్తి ప్రభుత్వాన్ని నిలదీశారు.

రైతుకు భూమి అంటే కేవలం ఆస్తి కాదని, అది తరతరాల కుటుంబ చరిత్ర,జీవనాధారమని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. తాతముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన భూములు, పూర్వీకుల సమాధులు,కుటుంబ,జ్ఞాపకాలు, ఆ భూములకు ఉన్న

అనుబంధాలను,కేవలం,పరిహారం,లెక్కలతో,వెలకట్టలేరన్నారు. సుప్రీంకోర్టు సైతం భూసేకరణలో బాధితుల ప్రయోజనాలు, మానవీయ దృక్పథం, న్యాయమైన పరిహారం ప్రాధాన్యతను గుర్తించిందని పేర్కొంటూ ప్రభుత్వం,రైతుల,మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

సాగునీటి హామీపై సంతకాలు పెట్టే దమ్ముందా?

రైతులు తమ భూములను త్యాగం చేస్తున్నది ఇతర ప్రాంతాల రైతులకు సాగునీరు అందాలనే ఆశయంతోనేనని పేర్కొన్నారు. పద్మారం ప్రాంత రైతులు భూములు కోల్పోతూ దిగువ,ప్రాంతాల,వ్యవసాయానికి,నీరు,అందాలని,కోరుకుంటున్నారని తెలిపారు. అయితే ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యాక ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందనే హామీని ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ లిఖితపూర్వకంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాటలతో కాకుండా అధికారిక హామీతో రైతులకు భరోసా కల్పించాలని స్పష్టం చేశారు,సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూములు సేకరిస్తే,ఆభూములపై,ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రైతులకు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని, వ్యవసాయ పనులు కోల్పోయే కూలీల కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి, జీవన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం భూముల విలువను లెక్కించకుండా రైతుల కుటుంబాల భవిష్యత్తు, భావోద్వేగాలు, వ్యవసాయ కూలీల జీవనోపాధి, గ్రామీణ వ్యవస్థపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏదిర రాజు, వీరన్నపేట ఉపసర్పంచ్ పరిగి శివకుమార్, జిల్లా సామాజిక మాధ్యమాల కన్వీనర్ మాల నవీన్, గొల్ల మల్లేష్, రవీందర్ రెడ్డి, భీమయ్య, మండల కార్యదర్శి నరేష్, చనగల యాదగిరి, జె. నరేష్, గిరిజన మోర్చా అధ్యక్షుడు విట్టల్, కృష్ణయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు

స్వామి శరణం అయ్యప్ప శరణం



అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డ్ కాలువైన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గద్వాల్ లో అయ్యప్ప మాల ధారణలో ఉన్న స్వాముల కొరకు తలపెట్టిన అన్నదాన కార్యక్రమం నేడు గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నదానం చేయడం జరిగింది.

తేదీ: 10-11-2026 నుండి 10-1-2027 వరకు

మొదటిరోజు అన్నదాతలి:- గౌరవ శాసన సభ్యులు బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి లి

ముందుగా అయ్యప్ప స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందిన ఎమ్మెల్యే ..

ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ..

ఎమ్మెల్యే గ మాట్లాడుతూ..

స్వామి శరణం స్వామి యే శరణమయ్యప్ప ...

పవిత్రమైన కార్తీక మాసంలో 41 రోజులపాటు నిష్ట నియమాలతో అయ్యప్ప దీక్షను స్వీకరించిన స్వాములు అయ్యప్ప స్వామి నిష్ట నియమాలను పాటించి మీరు కోరుకున్న కోరికలు అన్ని నెరవేర్చే విధంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులు మీకు ఉండాలని కోరుకుంటూ.

అయ్యప్ప స్వామి దేవాలయంలో 60 రోజులపాటు నిర్వహించే మాలధారణ అయ్యప్ప స్వామి బిక్ష (అన్నదానం కార్యక్రమం) ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరం జరగాలి అయ్యప్పలకు దాతలు సహకరించాలని కోరారు..

ఈ అన్నదాన కార్యక్రమం కు సహకరించిన దాతల కుటుంబ సభ్యులకు శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహలు యాదవ్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల్, కౌన్సిలర్స్ రామలింగేశ్వర కాంమ్లే, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, వంట భాస్కర్, ఆలు రామయ్య శెట్టి , వెంకటేశ్వర్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, గంట రమేష్, ప్రభాకర్ గౌడ్, మైలగడ్డ చంద్రశేఖర్, కిరణ్, వీరన్న గౌడ్, మాల శ్రీనివాసులు, నారాయణరెడ్డి, తెలుగు చంద్రశేఖర్, నరసింహులు యాదవ్, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు వైన్డింగ్ రాములు, ప్రధాన కార్యదర్శి టెంకాయల రవి, కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'చదువుకో తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులనుమహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, బీజేపీ యువ నాయకురాలు స్నిగ్ధ రెడ్డి ఘనంగా సన్మానించారు.



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో గద్వాల జిల్లా టాపర్గా నిలిచిన ఉత్తనూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థిని పవిత్రను మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, బీజేపీ యువ నాయకురాలు స్నిగ్ధ రెడ్డి ఘనంగా సన్మానించి,శ్రీ రామ్ గ్రూప్ సహకారంతో లక్ష రూపాయల చెక్కును అందజేశారు.దీంతో పాటు, గద్వాల జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో మండల స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించి ఉత్తమ ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రూ. 10,000 చొప్పున ప్రోత్సాహక చెక్కులను బహుమతిగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులను ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించేందుకు శ్రీ రామ్ గ్రూప్ సంస్థ 'చదువుకో తెలంగాణ' అనే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు.

మనిషికి ఎన్ని ఆస్తులు ఉన్నా.. చదువు లేకపోతే అవన్నీ వృథా అవుతాయని, విద్యే నిజమైన సంపద అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని వివరించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇచ్చే ఇటువంటి గుర్తింపు, ఆర్థిక ప్రోత్సాహకాలు వారిలో మరింత చదువుకోవాలనే కసిని, పోటీతత్వాన్ని నింపుతాయని,ప్రతిభ చాటిన విద్యార్థులంతా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజంలో ఉన్నతమైన స్థానాల్లో నిలవాలని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్కోటే, జిల్లా కోశాధికారి మీర్జాపురం వేముకటేశ్వర రెడ్డి, జిల్లా బిజెపైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి,శ్రీ రామ్ గ్రూప్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొల్చారం మండలంలో నేటి నుంచి గ్రామ సభలు.....

ఎంపీడీవో రఫీ ఉన్నిసా బేగం..



సీకే న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధికొల్చారం, నవంబర్10

కొల్చారం మండలంలో నేటి నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో ఎల్ ని నో ప్రభావం, వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. నీటి వృధా అరికట్టడం, ఇంకుడు గుంతల నిర్మాణం, వి వి జి రామ్ జి పథకంపై ప్రజలకు వివరిస్తామని తెలిపారు. మొదటిరోజు వెంకటాపూర్, వసురం తండాలో గ్రామసభ నిర్వహిస్తామని తెలిపారు.

అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు.....



సీకే న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధికొల్చారం,నవంబర్ 10ఆదిశక్తి పరాశక్తి శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకుంటే భక్తులందరికీ సకల శుభాలు కలుగుతాయని పాల్వంచ మంగమ్మ సత్యనారాయణ గౌడ్, మనీషాదుర్గ ప్రసాద్ గౌడ్ దంపతులు అన్నారు. కొల్చారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక మాత మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కొల్చారం గ్రామానికి చెందిన పాల్వంచ మంగమ్మ సత్యనారాయణ గౌడ్, మనీషాదుర్గ ప్రసాద్ గౌడ్ దంపతులు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దంపతులు అమ్మవారిని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, రామా గౌడ్, కృష్ణ గౌడ్ (కిట్టు), మౌనిక, సురేఖ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రంగంపేటలో కేత్ బచావో అభియాన్.. భూసార పరిరక్షణ.....

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన.....



సికె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధికొల్చారం, నవంబర్10:మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార పరిరక్షణ, మట్టి నమూనాల సేకరణ, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు పొలాల్లో మట్టి నమూనాలను ఎలా సేకరించాలి, వాటిని భూసార పరీక్షల కోసం ఎలా పంపించాలి, పరీక్షల ద్వారా నేలలోని పోషకాల స్థాయిని ఎలా తెలుసుకోవచ్చనే విషయాలను వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా అవసరమైన ఎరువులను మాత్రమే వినియోగించడం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువులను వినియోగించాలని సూచించారు. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచుకోవాలని, భూమి సహజ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రైతులకు వివరించారు. అలాగే వరి పంట కోతల అనంతరం మిగిలే వరి కొయ్యలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థం, మిత్ర పురుగులు, సూక్ష్మజీవులకు నష్టం కలుగుతుందని తెలిపారు. వాటిని భూమిలో కలపడం ద్వారా భూసారం మెరుగుపడుతుందని వివరించారు.

ఎల్‌నినో ప్రభావం కారణంగా యాసంగి సీజన్‌లో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలు సాగు చేయాలని సూచించారు. వరికి బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, శనగ, పొద్దుతిరుగుడు వంటి పంటలను సాగు చేయాలని వ్యవసాయ నిపుణులు సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ రైతులు లాభదాయకమైన పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఉమాకాంత్, డాక్టర్ సేవా నాయక్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ప్రతాప్ రెడ్డి, కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత, ఏఈఓ స్రవంతి, రంగంపేట ఉపసర్పంచ్ సురేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.ు

సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి.

- ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్.



విశాఖపట్నం, సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 10: ఈ నెల 12, 13 తేదీల్లో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర సంబంధిత అధికారులు, సీఐఐ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక వద్ద చేపడుతున్న మౌలిక సదుపాయాలు, అతిథులకు కల్పించాల్సిన సౌకర్యాలు, రవాణా, పార్కింగ్, భద్రత, పారిశుధ్యం తదితర ఏర్పాట్లను సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు, సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడి నుంచి వివిధ శాఖల మధ్య జరుగుతున్న సమన్వయం, అందిస్తున్న సేవలు, ఏర్పాట్ల పర్యవేక్షణకు సంబంధించిన విధానాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎన్నికల్లో విజయం సాధించినవారిని సత్కరించిన పంచకర్ల.

సి కె న్యూస్ ప్రతినిధి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపీటీసీ, జడ్పిటిసి కార్పొరేటర్ అభ్యర్థులను సత్కరించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. పెందుర్తి నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలు విశ్వాసం ఉంచి కూటమి అభ్యర్థులకు తమ మద్దతు తెలిపారని పేర్కొన్నారు. ఈ విజయంతో బాధ్యత మరింత పెరిగిందని, ఇక్కడితో ఆగకుండా భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికలోనూ కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. చివరిగా విజయం సాధించిన ప్రజాప్రతినిధులందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు..
పాతర్లపాడులో మాత్రం పూరిగుడిసెకు నిప్పంటుకుంటుందేమోనన్న భయం!

- ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోవడంతో నిరుపేద కుటుంబం ఆవేదన
- టపాసుల భయంతో తీవ్రమైన చలిలోనూ రాత్రంతా గుడిసెకు కాపలా కాస్తున్న తండ్రి
- సెంటు భూమి కూడా లేని మాకు ఇందిరమ్మ ఇల్లు ఎందుకు రాలేదు? అంటూ అల్లిక మునయ్య ప్రశ్న

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన అల్లిక మునయ్య కుటుంబం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లలో ప్రజలు దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటుంటే.. తమకు మాత్రం సొంత ఇల్లు లేక పూరిగుడిసెలోనే భయంభయంగా జీవించాల్సిన పరిస్థితి నెలకొందని బాధితుడు అల్లిక మునయ్య వాపోయారు.

దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు టపాసులు కాలుస్తుంటే ఎక్కడ ఆ నిప్పురవ్వలు తమ పూరిగుడిసెపై పడి ఇల్లు కాలిపోతుందోనన్న భయంతో తన తండ్రి తీవ్రమైన చలిని సైతం లెక్కచేయకుండా రాత్రంతా నిద్రపోకుండా గుడిసెకు కాపలా కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని కన్నీటిపర్యంతమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు కనిపిస్తుంటే.. తమ ఇంట్లో మాత్రం గుడిసెకు నిప్పంటుకుంటుందేమోనన్న ఆందోళనతో పండుగను సైతం ప్రశాంతంగా జరుపుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందన్న ఆశతో తమ కుటుంబం కూడా ఎన్నో ఆశలు పెట్టుకుందని తెలిపారు. మొదటి విడతలోనే తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరవుతుందని భావించామని, అయితే జాబితాలో తమ పేరు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని పేర్కొన్నారు.

సెంటు భూమి కూడా లేని మేము అనర్హులమా?

తమకు కనీసం సెంటు భూమి కూడా లేదని, సొంత ఇల్లు





కూడా లేని తమ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఎందుకు మంజూరు కాలేదని అల్లిక మునయ్య ప్రశ్నించారు. మరోవైపు వ్యవసాయ భూములు ఉన్నవారికి, ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. వారికి ఇళ్లు మంజూరు కావడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే తమలాంటి నిరుపేద కుటుంబాలను కూడా అధికారులు గుర్తించి న్యాయం చేయాలని కోరారు.ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు జరుగుతుంటే.. మరోవైపు పాతర్లపాడు గ్రామంలో తమలాంటి నిరుపేద కుటుంబం పూరిగుడిసెలోనే కాలం వెళ్లదీయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తమ కుటుంబ పరిస్థితిని పరిశీలించి, అర్హతను పరిగణనలోకి తీసుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని బాధితుడు అల్లిక మునయ్య ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకున్నారు.

అంగరంగా వైభవంగా ... పాగుంట వెంకన్న స్వామి రథోత్సవం



- రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లి దేవాలయం లో స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం రథోత్సవాన్ని పూజలు నిర్వహించి . స్వయంగా ఎమ్మెల్యే గారు చేతుల మీదుగా రథోత్సవం లాగారు రథోత్సవాన్ని ప్రారంభించారు .

ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ జాతర సందడి మొదలైంది. జోగుళాంబ గద్వాల జిల్లా కే.టి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)ప్రారంభమైనాయి. నేటి నుంచి తెలంగాణలో జాతర్ల సందడి మొదలైంది.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రైతులందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో పాడి పంటల తో కళకళాలడాల ని నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను.

జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..



శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో పాగుంట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారి రథోత్సవంలో బాసు హనుమంతు నాయుడు పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులను పొందారు.. అనంతరం, లిబిబాసు హనుమంతు నాయుడు గ

ఆలయ అర్చకులు ఉ పార్టీ శ్రేణులు శాలువలతో ఘనంగా సత్కరించారు....

అంతక ముందు,బాసు హనుమంతు నాయుడు గారిని గ్రామస్తులు ఉ పార్టీ నాయకులు బ్యాండ్ మేళాలతో బాణాసంచా కాలుస్తూ,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు....

– ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ప్రజలందరికీ పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర శుభాకాంక్షలు తెలిపారు...

పాగుంట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు....ఇలాంటి జాతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో భక్తిభావాన్ని, సంప్రదాయాలను మరింత పెంపొందిస్తాయని తెలిపారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేసిన సర్పంచ్ పర్చ రామచంద్రరావు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో అంగన్ వాడి కేంద్రంను సర్పంచ్ ఆకస్మిక తనిఖీలు చేశారు ... అంగన్వాడీలో జరుగుతున్న బోధన పనితీరును టీచర్ అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.. రికార్డులను పరిశీలించారు.. విద్యార్థులకు నాణ్యత ప్రకారం భోజనం అందించాలని కోరారు .. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ చెప్పారు..

సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ఎన్నారై యువకుడు

- వీధిలైట్ల వితరణ.. ఎస్ ఎస్ సి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం ప్రకటన



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.సేవా కార్యక్రమాలతో గ్రామాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, లక్ష్యసాధన పట్ల పట్టుదల పెంపొందించేందుకు ఎన్నారై యువకుడు భాగం రాకేష్ ముందడుగు వేశారు. బోనకల్లు మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన ఆయన, భాగం సేవా ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా చింతకాని మండలం చిన్నమండల గ్రామ పంచాయతీకి రూ. 15 వేల విలువైన వీధిలైట్లను అందజేశారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి పదో తరగతి విద్యార్థులతో మమేకమయ్యారు. ప్రేరణ కలిగే అంశాలను చెబుతూ విద్యార్థులను చైతన్యపరిచారు. క్రమశిక్షణతో చదివి పదో తరగతిలో 500 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 5 వేల నగదు బహుమతి అందజేస్తానన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగం రాకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి అవసరమైన వీధిలైట్లు అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రోత్సాహక బహుమతులు ప్రకటించడం అభినందనీయమన్నారు. యువకుడైనప్పటికీ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తంగిరాల మాధవి, భాగం పాపారావు, గుండ్ల రాంబాబు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం


ప్రవాస దౌత్యం!

విదేశాల్లో భారత మూలాలున్న వ్యక్తి ఏ విజయం సాధించినా మన దేశంలో సంబరం మొదలవుతుంది. తాజా అమెరికా ఎన్నికలు అందుకు మరో ఉదాహరణ. లాస్ ఏంజెలెస్ మేయర్‌గా కేరళలో పుట్టి ఆరేళ్ల వయసులో అమెరికా వెళ్లిన నిత్యా రామన్ ఎన్నికయ్యారు. అక్కడి లెక్కింపు ఇంకా అధికారికంగా పూర్తి కాలేదు. అయినా ఆమె అప్పటి మేయర్ కరెన్ బాస్‌పై స్పష్టమైన ఆధిక్యంతో గెలిచారు. ఈ ఏడాది జనవరిలోనే జోహ్రాన్ మామ్దానీ న్యూయార్క్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. దీంతో అమెరికాలోని రెండు అతిపెద్ద నగరాలను భారత మూలాలున్న నాయకులు నడిపించబోతున్నారు. మిషిగన్ నుంచి సెనేట్‌కు ఎన్నికైన అబ్దుల్ ఎల్-సయ్యద్ అమెరికా సెనేట్‌లో తొలి ముస్లిం సభ్యుడు. ఆయన భార్య డాక్టర్ సారా జుకాకు కర్ణాటక మూలాలున్న కుటుంబం నుంచి వచ్చారు. ప్రతినిధుల సభలో అమీ బెరా, రో ఖన్నా, ప్రమీలా జయపాల్, సుహాస్ సుబ్రమణ్యం తిరిగి గెలిచారు. ఫ్లోరిడా నుంచి పియా దండియా కొత్తగా సభలో అడుగుపెడుతున్నారు. ఈ విజయాలు గర్వకారణమే. ప్రవాస భారతీయులు మన దేశానికి సాంస్కృతికంగా, దౌత్యపరంగా ఒక బలం అనడంలో సందేహం లేదు. కానీ, ప్రవాస సమాజం అంటే ఒకే గొంతు కాదు. వారు తాము నివసిస్తున్న దేశ పౌరులు, ఆ దేశ రాజకీయాల్లో తమ సొంత అభిప్రాయాలతో పాల్గొంటారు. కాబట్టి వారి రాజకీయ చురుకుదనం భారత ప్రయోజనాలకు ఒక్కోసారి లాభం, ఒక్కోసారి నష్టం కలిగించవచ్చు. ఆ ప్రవాసులకు ఆతిథ్య దేశంలో హోదా, పలుకుబడి ఉన్నప్పుడే వారు మన దౌత్యానికి ఆస్తి అవుతారు. దీనికి చరిత్రలో ఉదాహరణలు ఉన్నాయి. ఒకప్పుడు అమెరికాలోని భారతీయులను ఉన్నత చదువులు చదివి, పన్నులు చెల్లించి, పిల్లలను బాగా చదివించే క్రమశిక్షణ గల సమాజంగా చూసేవారు. ఆ గౌరవం వల్లే 1990ల్లో, 2000ల తొలినాళ్లలో అమెరికా కాంగ్రెస్‌లో భారత్‌కు మద్దతు పెరిగింది. 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల తర్వాత అమెరికా ఆంక్షలు విధించినా వాజ్‌పేయి ప్రభుత్వం పరిణామాలను తగ్గించి సంబంధాలను నిలబెట్టగలిగింది. పౌర అణు ఒప్పందం సమయంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కూడా ప్రవాసుల పలుకుబడిని వాడుకుని అమెరికాలో విస్తృత రాజకీయ మద్దతు సాధించింది. 2015 గణతంత్ర దినోత్సవానికి అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామా ముఖ్య అతిథిగా రావడం ఆ సద్భావనకు కొనసాగింపు.

అయితే కాలం మారింది, ప్రవాస సమాజమూ మారింది. నేటి ప్రవాసుల్లో వివిధ వృత్తులు, నేపథ్యాలు, భావజాలాలున్నాయి. ఇది సహజం! ఇందులో ఒక వర్గం ప్రధాని నరేంద్ర మోదీ విధానాలకు గట్టి మద్దతుదారులు. మరో వర్గం కఠినమైన విమర్శకులు. ప్రధానంగా మోదీ-ట్రంప్ వ్యక్తిగత సాన్నిహిత్యంపై ఆశలు పెట్టుకుని సంబంధాలను నడపవచ్చని భావించడం వ్యూహాత్మకంగా సరిపోదని విశ్లేషకులు అంటున్నారు. గత ఏడాది అమెరికా భారీ సుంకాలు విధించినప్పుడు ఇది తేటతెల్లమైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో సుంకాలను 18 శాతానికి తగ్గిస్తామని ప్రకటన వచ్చింది. రష్యా చమురు కొనుగోళ్లు తగ్గించడం, అమెరికా వస్తువులకు మార్కెట్ తెరవడం వంటివి అందులో భాగం. కానీ తర్వాత అమెరికా సుప్రీంకోర్టు అత్యవసర అధికారాల చట్టం కింద సుంకాలు విధించడం చెల్లదని తీర్పు ఇచ్చింది. దీంతో పరిస్థితి మళ్లీ మారింది. పూర్తి వాణిజ్య ఒప్పందం ఇప్పటికీ ఖరారు కాలేదనే నివేదికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులతో మన ప్రభుత్వ వైఖరి మరింత ముఖ్యమవుతోంది. భారత విమర్శకులైన అమెరికా ప్రజాప్రతినిధులతో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై విమర్శలు ఉన్నాయి. ప్రమీలా జయపాల్ మోదీ ప్రభుత్వ మతపరమైన విధానాలను విమర్శించినప్పుడు ఆమెను దూరం పెట్టారు. మామ్దానీ విషయంలోనూ అదే జరిగింది. ఆయన జైలులో ఉన్న కార్యకర్త ఉమర్ ఖాలిద్‌కు మద్దతుగా లేఖ రాసినప్పుడు, విదేశాంగ శాఖ దీన్ని గట్టిగా తప్పుబట్టింది. ముందు సొంత బాధ్యతలపై దృష్టి పెట్టాలని సూచించింది. ప్రభుత్వ వాదనకు కూడా బలం ఉంది. మామ్దానీ గతంలో మోదీని 'యుద్ధ నేరస్తుడు' అని అనడం చాలామంది భారతీయులకు అభ్యంతరకరంగా అనిపించింది. 2002 గుజరాత్ అల్లర్లలో మోదీ పాత్రపై న్యాయస్థానాల్లో ఆయనకు క్లీన్ చిట్ వచ్చిందని మద్దతుదారులు గుర్తు చేస్తారు. ఒక విదేశీ నగర మేయర్ భారత అంతర్గత వ్యవహారాలపై వ్యాఖ్యానించడం సరికాదనే అభిప్రాయం కూడా ఉంది. అయినా దౌత్య కోణంలో చూస్తే ఒక ప్రశ్న మిగులుతుంది. న్యూయార్క్, లాస్ ఏంజెలెస్ వంటి మహానగరాల ప్రజలు ఎన్నుకున్న నాయకులను భారత దౌత్యం పూర్తిగా విస్మరించగలదా? విమర్శకులతో కూడా సంభాషణ కొనసాగించడమే పరిణతి గల దౌత్యం. స్నేహితులను పెంచుకోవడం, అభిప్రాయాలను ప్రభావితం చేయడం దౌత్యం లక్ష్యం. విదేశాల్లో ఒక పక్షం వైపు నిలబడి మరొకరిని దూరం పెట్టడం కాదు.

ఇప్పుడు ఈ చర్చకు మరింత ప్రాధాన్యం వచ్చింది. అమెరికా కాంగ్రెస్‌లోని రెండు సభలూ డెమోక్రాట్ల చేతికి వెళ్లాయి. ఇకపై వాణిజ్యం, రక్షణ ఒప్పందాలు, మానవ హక్కుల చర్చల్లో వారి పాత్ర పెరుగుతుంది. ఒకే పార్టీ లేదా ఒకే నాయకుడి దయపై ఆధారపడే విదేశాంగ విధానం ఇక పనిచేయదు. అందుకే రెండు పార్టీలతో, అన్ని భావజాలాల నాయకులతో సంబంధాలు నిలబెట్టుకోవడం భారత్‌కు అవసరం. ఇక్కడ మరో అంశం చర్చకు వస్తోంది. కొత్త తరం దౌత్యవేత్తలు విదేశాల్లో హిందుత్వను, హిందూ ప్రయోజనాలను ప్రోత్సహించే పనులు చేస్తున్నారనే వార్తలు కొన్ని వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలను స్వతంత్రంగా ధృవీకరించలేము. ప్రభుత్వం కూడా ఇలాంటి వాదనలను అంగీకరించలేదు. కానీ ఇవి నిజమైనా కాకపోయినా, వాటిపై మీడియా, విశ్లేషకులు తగినంత లోతుగా పరిశీలించలేదన్న విమర్శ ఉంది. పారదర్శకంగా విచారించి వాస్తవాలు బయటపెట్టడమే దేశ ప్రతిష్ఠకు మేలు. ఇంకో వైపు, కొన్ని దేశాలు తమ గడ్డపై భారత రాజకీయ సభలు, మతపరమైన ప్రదర్శనలు, ఖలిస్తానీ ర్యాలీలు వంటివి జరగడాన్ని ఆందోళనగా చూస్తున్నాయి. వీటివల్ల భారత దౌత్యంపై అదనపు భారం పడుతోంది. చివరగా, ప్రపంచం భారత్‌ను ఎందుకు గౌరవిస్తోంది అని ఆలోచించాలి. వేగంగా ఎదుగుతున్న, బహుళత్వం కలిగిన, లౌకిక ప్రజాస్వామ్య దేశంగా మనకు ఉన్న గుర్తింపే మన అసలైన బలం. ఒకప్పుడు ప్రవాస భారతీయులు ప్రపంచానికి చూపించింది ఆ ముఖాన్నే. మన దౌత్యం ఆ ముఖాన్ని కాపాడుకుంటూ, అన్ని వైపులా తలుపులు తెరిచి ఉంచినప్పుడే ప్రవాస భారతీయుల విజయాలు నిజంగా దేశానికి అస్తి అవుతాయి!

పనికొచ్చే పలుకు



పడిలేచే పరుగు!

ఢిల్లీలోని ఒక మైదానం. 18 ఏళ్ల కుర్రాడు నాటౌట్‌గా క్రీజులో నిలిచి ఉన్నాడు. అంతకు ముందు రాత్రే అతని తండ్రి కన్నుమూశాడు. ఇప్పుడు అతనికి.. ఇంటికి వెళ్లి ఏడ్వాలా, జట్టును కాపాడాలా? అనే సందిగ్ధం. జట్టునే ఎంచుకున్నాడు. 90 పరుగులు చేశాకే.. తండ్రి అంత్యక్రియలకు వెళ్లాడు. ఆ కుర్రాడే -విరాట్ కోహ్లీ. ఈ కథలో మనకు ఉపయోగపడేది క్రికెట్ కాదు, ఆయన నడుచుకున్న తీరు. కోహ్లీ జీవితాన్ని చూస్తే ఐదు అలవాట్లు కనిపిస్తాయి. అవి మనం కూడా అలవరచుకోవచ్చు.

1. బాధను పక్కన పెట్టే శక్తి

శోకం లేనట్టు నటించడం కాదు. సరైన సమయానికి చేయాల్సిన పనిని పూర్తి చేసి, తర్వాత ఆ బాధను గౌరవించడం. ఇది అందరికీ సాధ్యం కాదు, అందరూ చేయాల్సిన అవసరమూ లేదు. కానీ ముఖ్యమైన బాధ్యత ముందున్నప్పుడు.. మానసిక దృఢత్వాన్ని పెంచుకోవడమే వాస్తవం.

2. ఒక్క రోజులో మారిన అలవాట్లు

ఒకప్పుడు కోహ్లీకి ఫిటినెస్‌పై పెద్ద శ్రద్ధ ఉండేది కాదు. కానీ అగ్రస్థానం కావాలంటే అలవాట్లు మారాలని గ్రహించి, ఆహారం, వ్యాయామాన్ని పూర్తిగా మార్చుకున్నాడు. మనం కూడా "రేపటి నుంచి" అని వాయిదా వేసే అలవాటును వదిలేయాలి. ఈ రోజే ఒక్క అలవాటు మార్చి చూడండి: నిద్రపోయే వేళ, చక్కెర, లేదా రోజూ 30 నిమిషాల నడక.

3. ఓటమి నుంచి పాఠం

2014 ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్టుల్లో 134 పరుగులే చేసి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఆ దశలో తాను మానసికంగా చాలా కుంగిపోయానని తర్వాత అతనే చెప్పాడు. కానీ ఆగిపోలేదు. అనుభవజ్ఞుల సలహా తీసుకుని టెక్నిక్‌ను సరిదిద్దుకున్నాడు. అదే ఏడాది ఆస్ట్రేలియాలో నాలుగు సెంచరీలు కొట్టారు. ఇక్కడ పాఠం: సహాయం అడగడం బలహీనత కాదు. పరిష్కారం వెతికే తెలివి.

4. చేతలతోనే సమాధానం

విమర్శకులతో వాదించి సమయం వృథా చేయకుండా, ఆటతోనే బదులివ్వడం కోహ్లీ స్టయిల్. మనం కూడా సోషల్ మీడియా వాదనల్లో శక్తి ఖర్చు చేయకుండా, పనిలో నాణ్యత పెంచుకోవడమే మంచిది.

5. ఎగుడుదిగుళ్లలో సమతూకం

దాదాపు మూడేళ్ల పాటు సెంచరీ లేకుండా, కెప్టెన్సీ కూడా వదులుకున్నాడు. అప్పుడు విరామం తీసుకుని మానసిక ప్రశాంతతను వెతుక్కున్నాడు. తర్వాత 2022 ఆసియా కప్‌లో సెంచరీతో తిరిగి వచ్చాడు. అలసటగా అనిపించినప్పుడు విరామం తీసుకోవడం పిరికితనం కాదు, మళ్లీ వేగం అందుకునే ఏర్పాటు.

మూడు చిన్న పనులు చేసి చూడండి:

ఒక అలవాటును ఈ రోజే మార్చండి.

మీ రంగంలో మీకన్నా అనుభవమున్న ఒకరి సలహా అడగండి.

ఒక సాయంత్రం ఫోన్ పక్కన పెట్టి, మీ కోసం కాస్త సమయం గడపండి.

కోహ్లీ విజయం సెంచరీల్లో లేదు. ప్రతి పతనం తర్వాత లేవడంలో ఉంది. జీవితం ఒక మ్యాచ్ కాదు, మ్యాప్. సుదీర్ఘ సిరీస్. నిరంతర జర్నీ. ఒక ఇన్నింగ్స్ విఫలమైనంత మాత్రాన సిరీస్ ముగిసిపోదు.

కాలుష్యానికి 'నడ్జ్' మందు



కాలుష్య నివారణకు ప్రపంచవ్యాప్తంగా ప్రధానంగా రెండు మార్గాలు. మొదటిది 'ఆదేశం-నియంత్రణ'. అంటే చట్టాలు చేసి, నిబంధనలు పెట్టి, ఉల్లంఘించిన వారిని శిక్షించడం. రెండోది పర్యావరణ పన్నులు, సబ్సిడీల వంటి ఆర్థిక సంస్కరణలు. మన దేశంలో ఇన్నాళ్లూ మొదటి మార్గమే ప్రధాన ఆయుధం. వన్యప్రాణి రక్షణ చట్టం 1972, అటవీ పరిరక్షణ చట్టం 1980, నీటి కాలుష్య నివారణ చట్టం 1974, వాయు కాలుష్య నివారణ చట్టం 1981 దీనికి పునాది. అభివృద్ధి చెందిన అనేక దేశాల్లా మనం ఇప్పుడే పర్యావరణ పన్నుల మార్గంలోకి వెళ్లడం తొందరపాటే అవుతుంది. ఎందుకంటే అలాంటి పన్నులు అమలు కావాలంటే రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కావాలి, వాటిని జీఎస్టీ వ్యవస్థలో కలపడమూ సులువు కాదు. అయితే ఇక్కడ ఒక ప్రశ్న వస్తుంది. ప్రజలు రోజువారీ తీసుకునే నిర్ణయాలు కేవలం చట్టాలు, పన్నులు, నిబంధనల మీదే ఆధారపడతాయా? లేదా వారి ముందు ఆ ఎంపికలను ఎలా ఉంచుతున్నామన్నది కూడా ప్రభావం చూపుతుందా? కాలుష్యం విషయంలో ఈ ప్రశ్నకు చాలా ప్రాధాన్యముంది. మనం ఏం కొంటాం, ఎలా ప్రయాణిస్తాం, చెత్తను ఎలా పారేస్తాం అనే వ్యక్తిగత అలవాట్లే మొత్తం ఉద్గారాల్లో పెద్ద వాటా వహిస్తాయి. అందుకే 2021లో గ్లాస్గోలో జరిగిన కాప్ సదస్సులో భారత్ ప్రతిపాదించిన 'లైఫ్' (పర్యావరణం కోసం జీవనశైలి) ఉద్యమం ఇప్పుడు కీలకంగా మారుతోంది. పౌరులు పర్యావరణహిత జీవనశైలి వైపు మళ్లేలా చేయడమే దీని లక్ష్యం. ఇందులో ప్రవర్తనా శాస్త్రం చెప్పే 'నడ్జ్' అనే భావన ఉపయోగపడుతుంది. నడ్జ్ అంటే చిన్న మెత్తని తోపు. ప్రజల ఎంపిక స్వేచ్ఛను అడ్డుకోకుండా, ఆ ఎంపికలను అందించే తీరును కొద్దిగా మార్చి, కోరుకున్న మంచి నిర్ణయం వైపు నడిపించే పద్ధతి. ఇది అనేక రూపాల్లో ఉంటుంది. సమాచారాన్ని అర్థవంతంగా చెప్పడం, ముందే మంచి ఎంపికను 'డిఫాల్ట్'గా పెట్టడం, సమాజంలో చాలామంది చేస్తున్న మంచి పనిని ఆదర్శంగా చూపడం, తగిన ప్రోత్సాహకాలు ఇవ్వడం, మంచి అలవాటుకు అడ్డుగా నిలిచే అవరోధాలను తొలగించడం ఇలా వివిధ మార్గాలున్నాయి. చట్టం భయం కలిగిస్తే, నడ్జ్ అలవాటును మారుస్తుంది. రెండూ కలిస్తేనే ఫలితం బలంగా ఉంటుంది.

ఈ విధానం ఎక్కడ ఎలా పనిచేస్తుందో ముందుగా రవాణా రంగంలో చూద్దాం. ఎంత చెప్పినా ప్రజలు ప్రజా రవాణా వాడకపోవడానికి కారణాలున్నాయి. చివరి కిలోమీటర్ల వరకు సదుపాయం లేకపోవడం, భద్రతపై భయం, రద్దీ వేళల్లో విపరీతమైన ఇరుకువంటివి వారిని వెనక్కి లాగుతాయి. సంపన్న దేశాల్లో జరిగిన ప్రయోగాల్లో, ప్రతి ప్రయాణికుడికి తగినట్లు మార్గం చూపే స్పష్టమైన సమాచారం, ఎంత సమయం ఆదా అవుతుంది, ఎంత కాలుష్యం తగ్గుతుంది అనే వివరాలు ఇచ్చినప్పుడు ప్రజా రవాణా వాడకం పెరిగింది. హాంకాంగ్‌లో ఒక ప్రయోగం జరిగింది. రద్దీ ఎక్కువగా ఉండే 29 స్టేషన్లలో ఒకదానికి ఉదయం రద్దీ మొదలవడానికి ముందు ప్రయాణిస్తే 25 శాతం చార్జీ రాయితీ ఇచ్చారు. దాంతో ఆ స్టేషన్‌లో రైళ్ల రద్దీ 3 శాతం తగ్గింది. చిన్న రాయితీతో పెద్ద మార్పు వచ్చిన ఉదాహరణ ఇది. మన దేశంలోనూ ఇలాంటి ఆలోచనలకు అవకాశం ఉంది. ప్రతి రవాణా సాధనం ఎంత కాలుష్యం వెలువరిస్తుందో బహిరంగంగా ప్రదర్శించవచ్చు. తక్కువ కాలుష్యం కలిగిన మార్గాలను ఎంచుకున్న ప్రయాణికులకు 'ట్రావెల్ క్రెడిట్లు' ఇచ్చి, వాటిని తర్వాతి ప్రయాణాల్లో వాడుకునేలా చేయవచ్చు. బెంగళూరులో సాంకేతికత ఆధారంగా చేసిన ప్రవర్తనా అధ్యయనాలు, అడ్డంకులు తొలగిస్తే మెట్రో వాడకం పెరుగుతుందని చూపించాయి. ప్రజా రవాణా స్థలాల్లో నడక వల్ల ఎన్ని అడుగులు పడతాయి, ఎన్ని క్యాలరీలు ఖర్చవుతాయి అనే బోర్డులు పెడితే, రోజువారీ లక్ష్యాలను పట్టించుకునే వారు నడకకు ప్రాధాన్యమిస్తారు. ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఇంజిన్ ఆపే అలవాటు మన దేశంలో తక్కువ. ఇంగ్లండ్‌లోని కాంటర్‌బరీ రైల్వే గేటు దగ్గర జాగ్రత్తగా రూపొందించిన సూచన బోర్డులు ఇంజిన్ ఆన్‌లో ఉంచే డ్రైవర్ల సంఖ్యను తగ్గించాయి. ఆ బోర్డుల్లో మూడు రకాల సందేశాలు పనిచేశాయి. గాలి నాణ్యత మెరుగవుతుందనే ఫలితం, బాధ్యతగల డ్రైవర్‌గా సమాజంలో గౌరవం పొందే భావన, మన చర్యను మనమే ఆలోచించుకునే అవకాశం.

వర్ధమాన దేశాలను కలవరపెడుతున్న మరో సమస్య వ్యర్థాల నిర్వహణ, వినియోగ అలవాట్లు. 'వాడిన వస్తువును తిరిగి వాడటం, అనవసర వస్తువును నిరాకరించడం' అనే ఆలోచన ప్రజల్లో పెరగాలి. ఇందుకు ప్రజలకు శిక్షణ ఇవ్వడం కీలకం. పొడి చెత్త, తడి చెత్త, ప్రమాదకర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఎలా వేరు చేయాలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. కేరళలో హరిత కేరళం మిషన్ ఇందుకు మంచి ఉదాహరణ. శిక్షణ పొందిన పర్యవేక్షకులు, కార్మికులు ఇంటింటికీ వెళ్లి నిర్దిష్ట సమయాల్లో చెత్తను సేకరిస్తారు, వేరు చేస్తారు. వినియోగదారుల నుంచి తీసుకునే రుసుము రీసైక్లింగ్ యూనిట్లకు వెళ్తుంది. ఇలాంటి నమూనాను దేశంలోని ఇతర మున్సిపాలిటీల్లోనూ అమలు చేయవచ్చు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల విషయంలో, పరికరాలను ఎక్కువ కాలం వాడినవారికి మంచి మార్పిడి ఆఫర్లు ఇవ్వవచ్చు. అప్పుడు ప్రజలు గాడ్జెట్లను తరచూ మార్చకుండా, ఆలోచించి కొని, జాగ్రత్తగా వాడుకుంటారు.

నిజానికి ప్రవర్తనా విధానం మనకు కొత్తది కాదు. ఇంధన రంగంలో దీనికి మంచి ఉదాహరణలు ఉన్నాయి. విద్యుత్ పరికరాలపై కనిపించే స్టార్ రేటింగ్ లేబుళ్లు, వాటి నిర్వహణ ఖర్చు వివరాలు ప్రజలను విద్యుత్ ఆదా చేసే పరికరాల వైపు నడిపించాయి. 2015లో ప్రారంభమైన 'గివ్ ఇట్ అప్' ప్రచారం కూడా అలాంటిదే. ఎల్‌పీజీ సబ్సిడీని స్వచ్ఛందంగా వదులుకోవాలని సంపన్నులను కోరిన ఈ కార్యక్రమం ప్రభుత్వ వనరులను అవసరమైన వారికి మళ్లించడంలో సహాయపడింది. ఈ అనుభవాలను ఇప్పుడు ఇంకా విస్తృతంగా అమలు చేయాలి. జపాన్‌లో ఫుకుషిమా ప్రమాదం తర్వాత ఆచరణీయ విద్యుత్ పొదుపు చిట్కాలతో విస్తృత ప్రచారం చేశారు, పరిశ్రమలకు సాంకేతిక సాయం అందించారు. దాంతో ఇంధన వినియోగం తగ్గింది. ఇలాంటి వ్యూహాలను స్థానిక సంస్థల ద్వారా రాష్ట్రాల్లో అమలు చేయవచ్చు. అయితే ఒక విషయాన్ని మనం మరువకూడదు. ప్రవర్తనా విధానం చట్టాలకు ప్రత్యామ్నాయం కాదు. దీనికి సంస్థాగత మద్దతు, బలమైన మౌలిక సదుపాయాలు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు తోడైతేనే ఫలితం ఉంటుంది. మెట్రో లేని నగరంలో 'ప్రజా రవాణా వాడండి' అని చెబితే ఉపయోగం ఉండదు. చెత్త సేకరణ వాహనమే రాని వీధిలో 'వేరు చేయండి' అని బోర్డు పెడితే ఫలితం రాదు. కాబట్టి ముందు సదుపాయాలు కల్పించి, తర్వాత ప్రజలను అలవాటు వైపు నడిపించాలి. కానీ ఈ అలవాటు మార్పు లేకుండా కాలుష్య నియంత్రణ, స్థిరమైన అభివృద్ధి సాధ్యం కాదు. ప్రతి శీతాకాలంలో మన నగరాలు పొగమంచులో చిక్కుకోవడం, నదులు నురుగులతో నిండిపోవడం చూస్తూనే ఉన్నాం. ప్రభుత్వం నిబంధనలు పెడుతుంది, కానీ రోడ్డుపై ఇంజిన్ ఆపేదీ, చెత్తను వేరు చేసేదీ, బస్సు ఎక్కేదీ మనమే. బాధ్యతగల పౌరులతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం. అందుకే చట్టం, మౌలిక సదుపాయాలు, నడ్జ్.. ఈ మూడూ కలిసి నడవాలి. అప్పుడే 'లైఫ్' ఉద్యమం నినాదంగా కాకుండా, ప్రతి ఇంట్లో ఆచరణగా మారుతుంది. ■



మనం పిల్లల ముందు అనే చిన్న మాటలు వారి ఆలోచనలో లోతుగా నాటుకుపోతాయి. "ఇది చాలా ఖరీదు", "మనకు అంత స్థోమత లేదు", "డబ్బు సంపాదించడం కష్టం" అనే మాటలు పిల్లల్లో డబ్బంటే భయాన్ని, లేమి భావనను పెంచుతాయి. వాటి బదులు "ప్రస్తుతం అది మన బడ్జెట్‌లో లేదు" అనండి. "ప్లాన్ చేసుకుని దాన్ని ఎలా సాధించవచ్చో ఆలోచిద్దాం" అని చేర్చండి. ఈ మార్పుతో పిల్లలు డబ్బును సమస్యగా కాకుండా, ప్రణాళికతో నడిపే సాధనంగా చూడటం నేర్చుకుంటారు.

-మహాదేవ

వింతల్లో వింతలు

ఆ ఒక్క నిర్ణయం...!



మేరీల్యాండ్‌లోని బాల్టిమోర్‌కు చెందిన ఓ మహిళ భర్తను "కన్వీనియన్స్ స్టోర్‌కు వెళ్తున్నావా? నాకో లాటరీ టికెట్ తెచ్చిపెట్టు" అని అడిగిందట. ఆయన తెచ్చిన 'ఎక్స్‌ట్రీమ్ గ్రీన్' టికెట్‌ను కొడుకు 18వ పుట్టినరోజుకు బహుమతిగా ఇద్దామనుకున్నారు. కానీ చివరి క్షణంలో మనసు మార్చుకుని తానే గీకారు. అంతే, రూ.40 లక్షల పైచిలుకు (రూ.50,000 డాలర్లు) జాక్‌పాట్! ఆ ఒక్క నిర్ణయం మారకపోతే, కొడుకు గిఫ్ట్ తీసుకునేవాడు. ఆ డబ్బుతో బిల్లులు కడతారట, పొదుపు పెంచుతారట, కొడుక్కి సాయం చేస్తారట.



పదేళ్ల ప్రేమకు పెళ్లి ముహూర్తం

తెరపై తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న తమిళ నటి ప్రియా భవానీ శంకర్.. ఇప్పుడు నిజజీవితంలోనూ ఓ అందమైన ప్రేమకథకు శుభం కార్డు వేయబోతున్నట్లు తెలుస్తోంది. తన చిరకాల ప్రియుడు రాజ్‌వెల్ రాజ్‌తో కలిసి త్వరలోనే ఏడడుగులు వేయబోతున్నారనే వార్తలు కోలీవుడ్‌లో ఆసక్తి రేపుతున్నాయి. ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తూ ప్రియా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ప్రీ-వెడ్డింగ్ వేడుకలకు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ, మెడలో మల్లెపూల దండలు.. చేతులకు అందమైన గోరింటాకు అలంకరణతో కనిపించిన ఆమె ఫొటోలు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో పెళ్లి సంబరాలు మొదలైనట్లు ఈ చిత్రాలు సంకేతాలిస్తున్నాయి. కాలేజీ రోజులలో మొదలైన వీరి పరిచయం క్రమంగా ప్రేమగా మారింది. అలా దశాబ్దానికి పైగా కొనసాగిన అనుబంధం ఇప్పుడు పెళ్లి బంధంగా మారబోతున్నట్లు సమాచారం. ఈ ప్రయాణంలో భాగంగానే 2022లో ఈ జంట కలిసి ఓ అందమైన ఇంటిని కూడా కొనుగోలు చేశారు. అయితే పెళ్లి తేదీ, వేదికపై ఇప్పటిపరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. కుటుంబ సభ్యులు, అత్యంత ఆత్మీయుల మధ్య నిరాడంబరంగా వివాహ వేడుకను నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రియా నుంచి అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తుండగా, ఆమె షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల 'ఇరుముడి' సినిమాతో విజయాన్ని అందుకున్న ఈ అందాల తార.. ఇప్పుడు జీవితంలోనూ మరో కొత్త ప్రయాణానికి సిద్ధమవుతున్నారనే వార్త అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది.

సినిమాటోగ్రాఫర్ షాజీ కుమార్ కన్నుమూత!

మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షాజీ కుమార్ ఇక లేరనే వార్త చిత్ర పరిశ్రమను దిగ్భ్రాంతికి గురిచేసింది. మంగళవారం తెల్లవారుజామున కొచ్చిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలడంతో కన్నుమూసినట్లు సమాచారం. కెమెరా వెనుక ఉంటూనే తెరపై తనదైన ముద్ర వేసిన షాజీ కుమార్.. మలయాళ చిత్ర పరిశ్రమలో మాస్ సినిమాల సినిమాటోగ్రాఫర్‌గా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. తన కెరీర్‌లో అగ్ర కథానాయకులందరితోనూ పనిచేసిన ఆయన, 50కి పైగా చిత్రాలకు ఛాయాగ్రహణం అందించారు. ముఖ్యంగా 'పులిమురుగన్', 'నరన్', 'ఒడియన్', 'మధురరాజా', 'తొడరుమ్' వంటి చిత్రాలు ఆయన ప్రతిభకు అద్దం పట్టాయి. కథలోని



భావోద్వేగాలను, హీరోయిజాన్ని, యాక్షన్ సన్నివేశాల తీవ్రతను తన కెమెరా పనితనంతో ప్రేక్షకులకు మరింత చేరువ చేయడంలో ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. షాజీ కుమార్ మరణవార్త తెలియడంతో మలయాళ చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలముకున్నాయి. పలువురు సినీ ప్రముఖులు, నటీనటులు ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పిస్తున్నారు. తన కెమెరా కంటితో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు అందాన్ని అద్దిన షాజీ కుమార్.. ఇక జ్ఞాపకాల్లో మాత్రమే మిగిలిపోవడం సినీ అభిమానులను కలచివేస్తోంది.

హాట్ స్టార్!




దీపావళి పేరుతో శబ్ద కాలుష్యమా?

పండుగ అంటే ఆనందం పంచుకోవాలి.. కానీ ఆ ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకూడదంటోంది నటి రేణు దేశాయ్. దీపావళి వేడుకల పేరుతో అర్ధరాత్రి దాటినా భారీ శబ్దాలతో టపాసులు కాల్చడంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పండుగ సంబరాల మాటున వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఇబ్బందులను ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన ఆవేదనను బయటపెట్టారు. దీపావళి రోజున టపాసుల కాల్చడంపై ఏమైనా మాట్లాడితే తనను హిందూ వ్యతిరేకిగా ముద్ర వేస్తారనే ఉద్దేశంతోనే మౌనంగా ఉండిపోయానని వెల్లడించారు. అయితే పండుగ ముగిసిన తర్వాత కూడా రాత్రి 11 గంటల సమయంలో భారీ శబ్దాలతో బాణ సంచా కాల్చడాన్ని ఎలా సమర్థించుకుంటారని నిలదీశారు. ఇతరుల ఇబ్బందులను పట్టించుకోకుండా తమ ఆనందమే ముఖ్యమనుకోవడం మూర్ఖత్వమని, కనీస మానవత్వం లేకపోవడమేనని మండి పడ్డారు. దీపాల పండుగను ఆనందంగా జరుపుకోవడంలో తప్పులేదని, కానీ దాన్ని శబ్దాల పోటీగా మార్చవద్దని హితవు పలికారు. వీలైనంత వరకు రాత్రి 10 గంటల్లోపే టపాసుల సంబరాలను ముగించి, ఆ తర్వాత ఇతరులకు ప్రశాంతత కల్పించాలని కోరారు. ఇదే సమయంలో కాలుష్యంపై తన అభిప్రాయాలను కూడా పంచుకున్నారు. ఏడాదిలో 364 రోజుల పాటు వాహనాలు, పరిశ్రమల కారణంగా కాలుష్యం కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. మీ ఆనందం కోసం ఇతరులను ఇబ్బంది పెట్టకండి.. తోటి మనుషుల పట్ల కొంతైనా దయ చూపించండి అంటూ రేణు దేశాయ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.



బిజినెస్‌లో.. రాజమౌళి రికార్డుల వేట

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్‌స్టార్ మహేష్ బాబు కలయికలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై అంచనాలు రోజురోజుకూ ఆకాశాన్ని తాకుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి కథాంశంతో, భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ అడ్వెంచర్ ఎపిక్ ప్రస్తుతం షూటింగ్ చివరి దశకు చేరుకున్నట్లు సమాచారం. కెఎల్ నారాయణ నిర్మిస్తున్న చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి చిత్రీకరణ పూర్తి చేసి, 2027 ఏప్రిల్ 7న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదిలా ఉంటే.. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండగానే బిజినెస్ పర్గాల్లో 'వారణాసి' ప్రకంపనలు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు థియేట్రికల్ హక్కుల విషయంలో భారీ ఒప్పందం కుదిరినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ హక్కులను దాదాపు రూ.290 కోట్ల రికార్డు ధరకు దక్కించుకున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఈ ఒప్పందంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఇతర ప్రాంతాల థియేట్రికల్ హక్కులు, డిజిటల్ రైట్స్ విక్రయాల విషయంలో రాజమౌళి స్వయంగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అంతేకాదు, ఇంగ్లీష్‌తోపాటు ఇతర విదేశీ భాషల్లోనూ సినిమాను భారీస్థాయిలో విడుదల చేసేందుకు అంతర్జాతీయ స్టూడియోలతో సంప్రదింపులు సాగుతున్నాయట. విడుదలకు ముందే బిజినెస్‌తో సంచలనం సృష్టిస్తున్న 'వారణాసి'.. బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి చరిత్ర సృష్టిస్తుందో చూడాలి!





విజయాల కంటే అపజయాలే ఎక్కువ నేర్పించాయి..

విజయం మనకు ఆనందాన్నిస్తే.. అపజయం జీవితానికి అవసరమైన పాఠాలను నేర్పిస్తుందంటోంది స్టార్ హీరోయిన్ సమంత. జీవితంలో ఎదురైన వైఫల్యాలే తనను మరింత పరిణితితో ఆలోచించేలా చేశాయని చెబుతూ, వ్యాపార రంగంలో తనకు ఎదురైన అనుభవాలను తాజాగా ఓ షోలో పంచుకుంది. తన తొలి వ్యాపార భాగస్వామ్యం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదని వెల్లడించిన సమంత.. ఆ అనుభవాన్ని మాత్రం ఓటమిగా చూడటం లేదని చెప్పుకొచ్చింది. మొదటిసారి పెట్టుబడి పెట్టిన వ్యాపారం విఫలమైనా మంచిదేనని, ఎందుకంటే విజయాల కంటే అపజయాలే ఎక్కువ జీవిత పాఠాలను అందిస్తాయని అభిప్రాయపడింది. "నా జీవితంలో నేను నేర్చుకున్న పాఠాలన్నీ వైఫల్యాల నుంచే వచ్చాయి. విజయాలు నాకు పెద్దగా ఏమీ నేర్పించలేదు. అందుకే అపజయాలను కూడా జీవితంలో భాగంగా స్వీకరించాలి" అంటూ తన మనసులోని మాటలను బయటపెట్టింది. ఇదే సందర్భంగా వ్యాపార రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపైనా సమంత స్పందించింది. కొత్తగా ఏదైనా ప్రారంభించాలంటే మహిళల్లో భయం ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడింది. మహిళా పారిశ్రామికవేత్తలతో కలిసి పనిచేయడం తనకు కొత్త అనుభవమని తెలిపింది. ఇప్పటివరకు దాదాపు 8నుంచి 10 వ్యాపార సంస్థల్లో పెట్టుబడులు పెట్టానని, వాటిలో ఎనిమిది సంస్థలకు మహిళలే వ్యవస్థాపకులుగా ఉండటం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందని చెప్పింది. ప్రస్తుతం 'సెలబ్రిటీ మాస్టర్‌షెఫ్ తమిళం' షోకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సమంత.. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో కొత్త అధ్యాయాలకు సిద్ధమవుతోంది.